జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 30, ఆగస్టు 2024



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 30, ఆగస్టు 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం





తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం సాయంత్రం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్వాగతం పలుకుతున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన.

## ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సిటీగా

# అమరావతి రాజధాని

- 90 రోజుల్లో సీఆర్డీయే కార్యాలయ నిర్మాణం పూర్తి కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- రాజధానిలో చేపట్టిన జంగిల్ క్లియరెన్స్ పనులు త్వరితగితన పూర్తి చేయాలన్న సీఎం



**అమరావతి,మహానాడు:** అమరావతి రాజధాని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) సిటీగా ఉండాలని, ఆ దిశగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. పురపాలక శాఖా మంత్రి నారాయణ, సీఆర్డీయే అధికారులతో సీఎం చంద్రబాబు సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు.

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ స్ఫురణకు వచ్చేలా అమరావతి లోగోను ఆంగ్లంలో అమరావతి పేరులో మొదటి అక్షరం A, చివరి అక్షరం I అక్షరాలు కలిసి వచ్చేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ లోగో రూపొందించాలన్నారు. రాజధానిలో ఎటు చూసినా సాంకేతిక సౌలభ్యత ఉట్టిపడేలా రాజధాని నిర్మాణం ఉండాలన్నారు. అమరావతి దేవతల రాజధాని అని, అలాంటి గొప్ప రాజధాని పట్ల గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించి రాజధానిని భ్రష్టు పట్టించారని అన్నారు.

ఇప్పుడు మళ్లీ రాజధాని పనులు వేగంగా పునరుద్ధరించాల్సి ఉందన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి చేయడానికి పట్టే సమయం, పనులు చేపట్టడానికి టెండర్లు పిలవడం తదితర అంశాలపై ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. జీం7విధానంతో నిర్మాణం తలపెట్టిన సీఆర్డీయే కార్యాలయంను గత టీడీపీ ప్రభుత్వంలో ఏమాత్రం చేపట్టామో అంతకుమించి అంగుళం నిర్మాణం కూడా ముందుకు కదల్లేదని, గత ప్రభుత్వం ఈ నిర్మాణాలను పూర్తీగా వదిలేసిందని అధికారులు సీఎంకు సూచించారు.

ఇప్పుడు ఈ భవన నిర్మాణం పూర్తి చేయనున్నామని అధికారులు తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని 90 రోజుల్లో పూర్తీ చేసి కొత్త కార్యాలయాన్ని అందుబాటులోకి తేవాలని సీఎం అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాలకు కూడా అత్యాధుని టెక్నాలజీలను ఉపయోగించి, నాణ్యతలో ఎక్కడా కూడా రాజీ పడకూడదని సూచించారు.

### హ్యాపీనెస్ట్‌నూ గత ప్రభుత్వం నిలిపేసింది

టీడీపీ ప్రభుత్వం రాజధానిలో చేపట్టిన హ్యాపీనెస్ట్ ప్రాజెక్టుపైన ముఖ్యమంత్రి సమీక్షించారు. అమరావతి రాజధాని ప్రాంతంలో నివాసముండాలని మిగతా.. 2లో

## మాతృభాషలో ప్రాధమిక విద్యా బోధన

- అధ్యయనంతో విద్యార్థులకు విజ్ఞానం
- జీతం కోసం ఆంగ్లం.. జీవితం కోసం తెలుగు నేర్పిస్తాం
- నేను తెలుగు వాడిని... నాది ఆంధ్రప్రదేశ్ అని గర్వంగా చెప్పుకునే చేస్తాం
- 2047 నాటికి దేశంలో ఏపీ ప్రథమస్థానంలో ఉంచడానికి కృషి చేస్తున్నాం
- తెలుగు భాష పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం
- గిడుగు రామ్మూర్తి పంతులు 161వ జయంతిని పురస్కరించుకొని జరిగిన తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2లో

ప్రజాకోర్టులో తీర్పువచ్చింది..

## ఇక విశాఖ కోర్టులోనే తీర్పు రావాలి



- విశాఖ కోర్టుకు నా సొంత ఖర్చులతోనే వచ్చాను
- వైసీపీ రాసలీలల్లో అధికారులు కూడా భాగస్వాములు అయ్యారు
- సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో విశాఖ కోర్టుకు హాజరైన మంత్రి నారా లోకేష్
- తదుపరి విచారణ అక్టోబర్ 18కి వాయిదా

9లో..



సీఎం రేవంత్ రెడ్డిపై

## సుప్రీంకోర్టు సీరియస్

- వ్యక్తులను,పార్టీలను సంప్రదించి నిందితులకు బెయిల్ ఇస్తామా?
- సీఎంకు సుప్రీంకోర్టంటే గౌరవం ఉండద్దా?
- అలాగైతే మేం ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేస్తాం
- సుప్రీంకోర్టు జస్టిస్ గవాయి
- సారీ.. మేం రేవంత్‌రెడ్డికి కౌన్సిలింగ్ ఇస్తాం
- మరోసారి ఇలా జరగని లాయర్ల వేడుకోలు
- రేవంత్ వ్యాఖ్యలు బూమెరాంగ్

2లో

జెత్వానిని అక్రమ కేసులో

## ఇరికించారు



- పోలీసులు, వైకాపా నేతల కుట్ర
- ఒక్క రోజులోనే విచారణ.. సాక్ష్యాల సేకరణ ఎలా సాధ్యం?
- జెత్వాని కేసులో సమగ్ర విచారణ జరిపితే పెద్ద తలకాయలు బయటకు వస్తారు?
- పోలీసు ఉన్నాతాధికారుల పాత్ర పైనా లోతైన విచారణ జరపాలి
- సినీ నటీ జెత్వానిపై పెట్టిన అక్రమ కేసు రద్దు చేయాలని హైకోర్టులో న్యాయవాది నర్రా శ్రీనివాస్ పిటిషన్ దాఖలు.

2లో



## వాల్మీకి స్కామ్‌పై ఎందుకు నోరు మెదపడం లేదు?

- ఈడీ విచారణ కోరే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉందా?
- రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి గజదొంగ
- రుణమాఫీ విషయంలో రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి మోసం చేశారు
- ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా?
- 50 లక్షల రూపాయలు ఇస్తూ దొరికిన దొంగ రేవంత్ రెడ్డి
- పొంగులేటి ఇంటికి ఏమైనా స్పెషల్‌గా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉందా?
- మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చిట్ చాట్

2లో

# జగన్‌కు ఎంపీల ఝలక్

- ఎంపి-వైసీపీకి ఎంపి బీద, మోపిదేవి రాజీనామా
- టీడీపీలో చేరతామని ప్రకటన
- జగన్ నియత్రృత్వం భరించలేకనే వెళ్లిపోతున్నామని స్పష్టీకరణ
- బాబు మా బాస్: బీద మస్తాన్ రావు
- టీడీపీలో చేరతా: మోపిదేవి




**ఢిల్లీ,మహానాడు:** అనుకున్నట్లే జరుగుతోంది. వైసీపీ ఎంపీల వికెట్లు కూలిపోతున్నాయి. వైసీపీ అధినేత జగన్ లండన్ నుంచి వచ్చేలోగా, వైసీపీ దుకాణం మూతపడే పరిస్థితి కనిపిస్తోంది. తొలి దశలో ఎంపి మోపిదేవి రమణ, బీద మస్తాన్‌రావు వైసీపీ సభ్యత్వం, రాజ్యసభ సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

ఆ మేరకు వారు రాజ్యసభ చైర్మన్‌ను కలసి రాజీనామా సమర్పించారు. త్వరలో టీడీపీలో చేరతామని ప్రకటించారు. జగన్ నియంతృత్వాన్ని భరించలేకనే రాజీనామా చేస్తున్నామన్నారు. జగన్ ఇప్పటికైనా మారాలన్నారు. ఇక రెండో దశలో మరికొంతమంది ఎంపీలు వైసీపీకి రాజీనామా చేయనున్నారు. ఆ ప్రకారంగా జగన్ లండన్‌నుంచి తిరిగి వచ్చే లోగా, ఎంతమంది ఉంటారన్నది అర్థం కానంత ఆందోళనకర పరిస్థితి.

రాజ్యసభ పదవికి, వైసీపీకి మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్ రావులు రాజీనామా చేశారు. పార్లమెంట్‌లో రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా పత్రాలను ఇరువురూ అందజేశారు. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా పత్రాలను అందజేశారు. అనంతరం వైసీపీకి సైతం రాజీనామా చేశారు.

వైసీపీ ద్వారా సంక్రమించిన రాజ్యసభ ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నానని మోపిదేవి వెల్లడించారు. ఏ సందర్భంలో వైసీపీకి రాజీనామా చేస్తున్నాను ఏమిటనేది వైసీపీ నేతలే ఆలోచించాలన్నారు. తాను తీసుకున్న నిర్ణయం సరైనదో కాదో వైసీపీ వాళ్లే చెబుతారని అన్నారు. చిల్లరగా మాట్లాడే మనస్తత్వం తనది కాదని, రాజ్యసభ పదవిపై తాను మొదటి నుంచి ఇంట్రెస్ట్ గా లేనన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రబాబు నాయకత్వంలో టీడీపీలో చేరుతానని మోపిదేవి వెంకట రమణ ప్రకటించారు. రాజకీయ వ్యవస్థను, రాష్ట్ర పరిపాలన గాడిలో పెట్టాలని చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ నేతలు కూడా తనతో చర్చించారని మోపిదేవి వెల్లడించారు.

రాజీనామా చేసిన తర్వాత నియోజకవర్గం వెళ్లి కార్యకర్తలతో సమావేశం అవుతానని తెలిపారు. రాజీనామా చేసిన తర్వాత తాను ఖాళీగా ఉండాలని అనుకోవడం లేదన్నారు. వైసీపీ అధినేత జగన్ మిగతా.. 2లో

## ఒవైసీ ఆస్తులను కూల్చేందుకు ధైర్యం చాలడం లేదా?

- ఒవైసీ కాలేజీలకు అడ్డొచ్చిన విద్యార్థులు పల్లా కాలేజీకి రాలేదా?
- హిందువులు ఉన్న చోట హైడ్రా కూల్చివేతలు
- పాతబస్తీకి వెళ్లే దమ్ము, ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదా?
- ప్రమోషన్ కోసం పని చేస్తున్నారా?
- ఒవైసీ కాలేజీలకు అడ్డొచ్చిన విద్యార్థులు పల్లా కాలేజీకి రావడం లేదా?
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీరును తప్పుబట్టిన బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**హైదరాబాద్,మహానాడు:** హైడ్రా పని చేస్తున్న తీరుపై బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓల్డ్ సిటీలో నిర్మాణాలను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. హైడ్రా కమిషనర్ రంగానాథ్ తీరును తప్పుబట్టారు. ఆయన ప్రమోషన్ కోసం పని చేస్తున్నారా? లేక ఓ అజెండాతో పని చేస్తున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వెంకట్రామిరెడ్డికి కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చినట్లు, మీకు ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏమైనా టార్గెట్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. మిగతా.. 2లో



అయిదేళ్లలో ఒక్కసారి కూడా ప్రభుత్వ పెద్దలు మా గోడు వినలేదు

5లో



ఆ రూ.200 కోట్లు ఎవరు తిన్నారు?

8లో



మంకీపాక్స్ ఆర్టీపీసీఆర్ కిట్ ఆవిష్కరించిన చంద్రబాబు

3లో



రూ.10 లక్షల బీమాకు త్వరలో శ్రీకారం

9లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com



డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 30, ఆగస్టు 2024

# జగన్‌కు ఎంపీల ఝలక్

(మొదటిపేజీ తరువాయి..)

తన వైఖరి మార్చుకోవాలన్నారు. పార్టీ మారుతున్న తనపై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. గతంలో తనకు ఎలాంటి ఇబ్బందులు కలగజేసారో అందరికీ తెలుసని మోపిదేవి తెలిపారు.

రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన అనంతరం బీద మస్తాన్ మీడియాతో మాట్లాడుతూ.. తన సోదరుడు బీద రవి చంద్ర కూడా టీడీపీలోనే ఉన్నాడన్నారు. మోపిదేవి వెంకటరమణ కిందిస్థాయి నుంచి వచ్చారన్నారు. చైర్మన్ ఫార్మాట్లోనే రాజీనామా చేశానన్నారు. రాబోయే రాజకీయ భవిష్యత్తుపై కుటుంబ సభ్యులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు.

గతంలో చంద్రబాబు నాయుడు మా బాస్ అని సమాధాన మిచ్చారు. వ్యక్తిగత కారణాల వల్ల స్వచ్ఛందంగా రాజీనామా చేశానని బీద మస్తాన్ రావు తెలిపారు.

# వాల్మీకి స్కామ్‌పై ఎందుకు నోరు మెదపడం లేదు?

హైదరాబాద్,మహానాడు:

రేవంత్ రెడ్డి చేసేది చిట్ ఛాట్ కాదు...చీట్ ఛాట్. ఢిల్లీలో చిట్ చాట్ చేస్తూ ఓల్డ్ సిటీ విద్యుత్ బకాయిలను ఆదానీకి అప్పగిస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో మేము అడిగితే మేమెక్కడ అన్నామని అంటున్నారు. అబద్ధాలను,గోబెల్స్ ను ప్రచారం చేస్తున్నారు.

రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి గజదొంగ. వంద శాతం రుణమాఫీ చేస్తామని మోసం చేశావు.మీ మంత్రులు,ఎమ్మెల్యేలు రుణమాఫీ జరగలేదని అంటున్నారు. రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అధికారులపై పేపర్లు విసిరేశారు. రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని

తుమ్మల చెప్పారు.

ఆగస్టు 15 లోగా ఎందుకు రుణమాఫీ చేయలేకపోయారు? నేను విసిరిన ఛాలెంజ్ అదే.50 లక్షల రూపాయలు ఇస్తూ దొరికిన దొంగ రేవంత్ రెడ్డి. బిఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి.

ఢిల్లీలో రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి తప్పుదోవ పట్టిస్తున్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడు హైదరాబాద్ వస్తారో చెప్పాలి. నేను ఎయిర్ పోర్టుకు వెళ్లి రాహుల్ గాంధీని రిసీవ్ చేసుకుని, సీఎం స్వంత గ్రామానికి రుణమాఫీ అయిందో లేదో చెప్పడానికి తీసుకువెళ్తా. వ్యవసాయ శాఖా మంత్రి చెప్పినట్లు 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు.రుణమాఫీ విషయంలో రాహుల్ గాంధీని రేవంత్ రెడ్డి మోసం చేశారు.వరంగల్ సభకు రాహుల్ గాంధీని మూడు సార్లు రేవంత్ రెడ్డి పిలిచినా రావడం లేదు.

వాల్మీకి స్కామ్ పట్టపగలు నిలువు దోపిడీ. ప్రభుత్వ డబ్బుతో కార్లు,బంగారం కొన్నారు. తెలంగాణకు చెందిన తొమ్మిది కంపెనీల అకౌంట్స్ కు డబ్బులు ట్రాన్స్ఫర్ అయ్యాయి.వాల్మీకి స్కామ్ పై కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదు? వాల్మీకి స్కామ్ డబ్బులు ఎవరికి వచ్చాయో నేను,రేవంత్ రెడ్డి వెళ్లి ఈడీ విచారణ కోరుతాము. దానికి రేవంత్ రెడ్డి సిద్ధమా? వాల్మీకీ స్కామ్ పై ఈడీ విచారణ కోరే దమ్ము కాంగ్రెస్ పార్టీకి ఉందా.?

తెలంగాణలో కాంగ్రెస్,బీజేపీ కుమ్మక్కు అయ్యాయి. వాల్మీకి స్కామ్ పై తెలంగాణలో ఈడీ విచారణ ఎందుకు జరగడం లేదు? వాల్మీకి స్కామ్ పై రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటంలేదు? వాల్మీకి స్కామ్ పై కాంగ్రెస్,బీజేపీ నేతలు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదు? వాల్మీకి స్కామ్ పై ఈడీ విచారణ చేయాలని బిఆర్ఎస్ తరపున ఈడీని కలుస్తాము.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కూల్చివేతల సర్కార్. హైదరాబాద్ బ్రాండ్ ను కూల్చివేశారు. కేసీఆర్ కిట్,రైతు బంధును కూల్చి వేశారు.ఎమ్మెల్యేల ఫిరాయింపుతో ప్రజాస్వామ్యాన్ని కూల్చారు. రాష్ట్రంలో వైద్య వ్యవస్థను కూల్చారు. దేవుళ్ళపై ఒట్టు వేసి ప్రజల విశ్వాసాలను కూల్చారు. గొర్రెల కాపర్ల ఉపాధిని కూల్చారు.

హైడ్రా ఆఫీసు బుద్ధ భవన్ నాలా కింద ఉంది దాన్ని కూలగొడతారా? రంగనాథ్ తన ఆఫీసును కూలగొట్టుకుని ఇతర బిల్డింగులు కూలగొట్టాలి. జిహెచ్ఎంసి ఆఫీసు నాలా కింద ఉంది.దాన్ని కూలగొడతారా? నెక్లెస్ రోడ్ పక్కన ఉన్న రెస్టారెంట్స్,ఇతర వాణిజ్య భవనాలను కూలగొడతారా?

మీరాలం,ఉప్పల్, రామంతపూర్ చెరువుల్లో పెద్ద,పెద్ద టవర్లు వచ్చాయి. పొంగులేటి ఇంట్లో నీళ్లు చెరువులోకి వెళ్తున్నాయా? ఎక్కడికి వెళ్తున్నాయి? పొంగులేటి ఇంటికి ఏమైనా స్పెషల్ గా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఉందా?

మిషన్ కాకతీయపై విచారణ చెయ్యి అధికారం నీ చేతులోనే ఉంది కదా రేవంత్ రెడ్డి.

తెలంగాణ తల్లి విగ్రహానికి శంఖుస్థాపన చేస్తే మంత్రులు ఎవరు రాలేదు. తెలంగాణ తల్లికి రూపం ఇచ్చింది కేసీఆర్. కేసీఆర్ ఆనవాళ్ళపై రేవంత్ రెడ్డి నిలబడ్డారు. సీఎం స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరం. వక్రబుద్ది ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయి.

ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా? సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసింది. కవిత బెయిల్ విషయంలో న్యాయం,ధర్మం గెలిచింది. ఈడీ,సీబీఐ పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సిసోడియా కు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం.. కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా? ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోంది. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడతాను

కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9 లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారు. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895 లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారు. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పి.ఏల పేరు మీద భూములు కొంటున్నారు.

సీఎం రేవంత్ రెడ్డి స్వంత నియోజకవర్గం కొడంగల్ లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గింది. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డి.కె.అరుణను గెలిపించారు. మోడీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారు. హైడ్రా విషయంలో అందరికీఒకటే రూల్ ఉండాలి. కాంగ్రెస్ పార్టీలో ఉన్న పట్నం మహేందర్ రెడ్డి,గుత్తా అమిత్ రెడ్డిని రేవంత్ రెడ్డి సస్పెండ్ చేయాలి. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి స్థానికసంస్థల ఎన్నికలు జరపాలి. రాహుల్ గాంధీ ఆదానీ వద్దు అంటే, రేవంత్ రెడ్డి అదానీ కావాలని అంటున్నారు. రుణమాఫీపై మేము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకు? ప్రజల కోసం పోరాడే బాధ్యతను ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఇచ్చారు.

# సీఎం రేవంత్ రెడ్డిపై సుప్రీంకోర్టు సీరియస్

ఢిల్లీ,మహానాడు:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు చేయడంపై మీడియా చిట్ చాట్ లో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సుప్రీం కోర్టు తీవ్రంగా పరిగణించింది.

ఓటుకు నోటు కేసు విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయి రేవంత్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని నిందితులకు తాము బెయిల్ ఇస్తామా అని రేవంత్ రెడ్డి తరపు అడ్వొకేట్లను ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తికి సుప్రీం కోర్టు పట్ల గౌరవం ఉండాలని అన్నారు.

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సముచితం కాదన్నారు. ఇలాంటి కండక్ట్ ఉన్న వ్యక్తి తెలంగాణ సీఎంగా ఉన్నాడు కాబట్టి తాము ఓటుకు నోటు కేసును పిటిషనర్ కోరినట్టు మధ్యప్రదేశ్ హైకోర్టు బదిలీ చేయాలని ఆదేశాలు ఇవ్వొచ్చు అన్నారు. ఈ దశలో రేవంత్ రెడ్డి తరపున వాదిస్తున్న సీనియర్ అడ్వొకేట్లు జోక్యం చేసుకొని ముఖుల్ రోహత్గీ, సిద్దార్థ లూథ్రా ఇంకోసారి ఇలాంటివి రిపీట్ కాకుండా చూసుకుంటామని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డికి కౌన్సెలింగ్ ఇచ్చి మరోసారి రిపీట్ కానివ్వబోమనిని, సీఎం కామెంట్స్ పై ఎలాంటి ఆదేశాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. అడ్వొకేట్ల విజ్ఞప్తికి స్పందించిన జస్టిస్ గవాయి కేసు విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

# ఒవైసీ ఆస్తులను కూల్చేందుకు ధైర్యం చాలడం లేదా?

(మొదటిపేజీ తరువాయి..)

గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... మీకు మీరు పోలీసు అధికారి అనుకుంటున్నారా? లేక రాజకీయ నాయకుడు అనుకుంటున్నారా? అని రంగనాథ్‌ను ప్రశ్నించారు. తనను విమర్శించే ముందు ఆలోచించాల్సింది అన్నారు. హైడ్రా పేరుతో వసూళ్లు జరుగుతున్నట్లుగా తన దృష్టికి వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి కూడా చెప్పారని గుర్తు చేశారు. దీనిని బట్టి హైడ్రా ఎలా నడుస్తుందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు.

సల్కం చెరువులోని ఒవైసీ భవనాల కూల్చివేతల విషయంలో విద్యార్థుల భవిష్యత్తు అంటూ రంగనాథ్ నీతులు చెబుతున్నారని, మరి కేఎల్ఆర్ ఇనిస్టిట్యూషన్స్, పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి సంస్థలకు వర్తించదా? అని ప్రశ్నించారు.

ఒవైసీ భవనాల కూల్చివేతకు విద్యార్థులు, విద్యా సంవత్సరం అడ్డు వచ్చాయని చెబుతోన్న రంగనాథ్... ఇతర సంస్థల విషయంలో ఆ ఆలోచన ఎందుకు చేయడం లేదన్నారు. 365 రోజులు ఒవైసీ విద్యాసంస్థలు రన్ అవుతుంటే మీకు కూల్చేందుకు సమయం ఎలా చిక్కుతుందో చెప్పాలన్నారు.

అలాంటప్పుడు ఎన్ కన్వెన్షన్ కూల్చివేత సమయంలో అడ్వాన్స్ ఇచ్చిన వారి పరిస్థితి ఏమిటో చెప్పాలన్నారు. మీరు కూల్చాలనుకున్న నిర్మాణాలను వెంటనే కూల్చేస్తున్నారని, కానీ మీ మిత్రుడు ఒవైసీకి చెందిన సంస్థలపై సాకులు చెబుతున్నారని మండిపడ్డారు. అక్బరుద్దీన్ ఒవైసీని ఉపముఖ్యమంత్రిగా చేస్తానని రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. ఇప్పటికే అక్బరుద్దీన్ అనధికార ఉపముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. ఒవైసీ భవంతులను కూల్చేందుకు ఈ ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం లేదన్నారు.

హిందువులు ఉన్న చోట హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని, మరి పాతబస్తీకి ఎందుకు వెళ్లడం లేదో చెప్పాలన్నారు. పాతబస్తీకి వెళ్లే దమ్ము, ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదా? లేదంటే పూర్తిగా ఒవైసీ కనుసన్నుల్లో ఈ ప్రభుత్వం పని చేస్తోందా? అనే అనుమానం కలుగుతోందన్నారు. గతంలో బీఆర్ఎస్ ఇలాగే మజ్లిస్ పార్టీతో దోస్తీ చేస్తే ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.

ఒవైసీ ఆస్తుల వైపు చూసేందుకు కూడా ప్రభుత్వానికి ధైర్యం చాలడం లేదన్నారు. పాతబస్తీలో హైడ్రా ఎందుకు పని చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కూల్చివేతల విషయంలో హైడ్రా ఒక వర్గాన్ని మాత్రమే టార్గెట్ చేస్తున్నట్లుగా కనిపిస్తోందన్నారు. ఒవైసీ కాలేజీని కూల్చిన తర్వాతే ఇతర సంస్థలను ముట్టుకోవాలని అల్టిమేటం జారీ చేశారు. తెలంగాణలో స్టీరింగ్ మజ్లిస్ చేతిలో ఉన్నట్లుగా కనిపిస్తోందన్నారు.

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సిటీగా అమరావతి రాజధాని

(మొదటిపేజీ తరువాయి..)

కోరుకునే వాళ్ల కోసం 14 ఎకరాల్లో హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును రూపొందించామని, కానీ 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ ప్రాజెక్టుకు గ్రహణం పట్టిందన్నారు. హ్యాపీనెస్ట్ ప్లాట్లన్నీ అప్పట్లో ఒక్క గంటలో అమ్ముడపోయాయని, అయితే తరువాత వచ్చిన ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిలిపేయడంతో కొనుగోలుదారులు వెనక్కివెళ్లిపోయారని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.

దీనివల్ల సీఆర్డీఏకు భారీ నష్టం వచ్చిందన్నారు. హ్యాపీనెస్ట్ లో గత ప్రభుత్వం చర్యలతో ఏర్పడ్డ నష్టాన్ని పూడ్చేలా విధానాలు రూపొందించాలని అధికారును ఆదేశించారు. ఈ ప్రాజెక్టును మళ్లీ పునరుద్ధరించాలన్నారు. రాజధానికి సంబంధించి ఇంకా 3,558 ఎకరాలు సేకరించాల్సి ఉందని, రాజధాని పరిధిలోని రెండు గ్రామాల రైతులు భూములు ఇచ్చేందుకు ముందు కొస్తున్నారని సీఎంకు అధికారులు తెలిపారు.

అయితే డెవలప్ చేసిన ప్లాట్లను ఆ రైతులకు కేటాయించే విషయంలో చిన్న చిన్న అభ్యంతరాలున్నాయని అధికారులు వివరించగా రైతులతో మాట్లాడి దాన్ని పరిష్కరించి ముందుకెళ్లాలని సీఎం సూచించారు. రాజధానిలో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ పనులపై సీఎం సమీక్షించారు. జంగిల్ క్లియరెన్స్ కోసం 190 హిటాచి మిషన్లు కంప చెట్లను తొలగిస్తున్నాయని, దాదాపు 60 శాతం జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించారు.

బిల్డింగ్ నిర్మాణం, క్లియరెన్స్‌లో టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం సూచించారు. జంగిల్ క్లియరెన్స్ మదింపునకు డ్రోన్లను ఉపయోగించాలని సీఎం అన్నారు. క్లియరెన్స్ పనులు కూడా డ్రోన్స్ ద్వారా పర్యవేక్షించాలన్నారు.

### మెట్రో రైలు ప్రాజెక్టు పనులు వేగవంతం చేయండి

విశాఖపట్నం, విజయవాడలో చేపట్టబోయే మెట్రో రైలు ప్రాజెక్టు పనులను త్వరితగతిన చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టును రెండు ఫేజుల్లో చేపడతామని ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణా రెడ్డి సీఎంకి వివరించారు.

ఫేజ్-1లో 46 కిలో మీటర్ల మేర రూ.11,400 కోట్ల వ్యయంతో మెట్రో రైలు నిర్మిస్తామని, తరువాత ఫేజ్-2లో 30 కిలోమీటర్ల మేర రూ.5,734 కోట్లతో మెట్రో రైలు నిర్మిస్తామన్నారు. ఫేజ్-1 మెట్రో రైలు పనులు మొదలు పెట్టి నాలుగేళ్లలోపు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే విజయవాడలో 38 కిలోమీటర్ల మేర రూ.11వేల కోట్లతో చేపట్టబోయే మెట్రో రైలు నిర్మాణ ప్రాజెక్టు పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు.

## లంచాల అధికారులపై

# వేటు తప్పదు

## - ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:



హైదరాబాద్‌లో హైడ్రా పేరు చెప్పి భయపెట్టి.. బెదిరించి కొందరు కింది స్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పందించారు. గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు మూడేండ్ల కిందటి ఫిర్యాదులను అడ్డంగా పెట్టుకొని కొన్ని చోట్ల రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని.. అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై ఫోకస్ పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు.

## జెత్వానిని అక్రమ కేసులో

# ఇరికించారు

అమరావతి,మహానాడు:

ముంబై సినీనటి జెత్వానిని అక్రమ కేసులో ఇరికించిన వ్యవహారంలో అప్పటి పోలీసులు, వైకాపా నేతలు కుట్ర పూరితంగా వ్యవహరించారని హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాస్ అన్నారు.

మార్చి 2వ తేదిన కేసు నమోదు చేసి... మార్చి 3న ముంబై వెళ్లి అరెస్టు చేశారని... ఒక్కరోజులోనే విచారణ, సాక్ష్యాల సేకరణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఫోర్జరీ కేసులో సంబంధం లేకున్నా హీరోయిన్ తల్లిదండ్రులను వృద్ధులని చూడకుండా అరెస్టు చేశారని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపితే పెద్ద తలకాయలు బయటకు వస్తాయన్నారు. పోలీసు ఉన్నతాధికారుల పాత్రపై లోతైన దర్యాప్తు జరపాలన్నారు.

# మాతృభాషలో ప్రాథమిక విద్యా బోధన

విజయవాడ,మహానాడు:

మాతృభాషలో అధ్యయనం చేస్తేనే విజ్ఞానం వస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.

తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు. మాతృభాష తెలుగును కాపాడుకోవాలని చేసే ప్రయత్నంలో పునరంకితం కావడానికి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి స్వాగతం పలికిన అనంతరం తెలుగు భాష ఔన్నత్యం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నేడు మహనీయుడైన గిడుగు రామ్మూర్తి 161వ జయంతి జరుపుకుంటున్నాం.

తెలుగుభాషను గౌరవించుకోవడం కోసం, కాపాడుకోవడం కోసం ఒక స్ఫూర్తిని తీసుకోవాలన్న ఉద్దేశంతో తెలుగు వెలుగైనటువంటి గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాష దినోత్సవంగా జరుపుకుంటున్నాం. భాష లేకపోతే మన మనుగడే ఉండదు. తెలుగు జాతికి ఉనికికి, నాగరికత, సంస్కృతి, సంప్రదాయాలకు మూలం భాష. మనమంతా తెలుగు మాట్లాడుతున్నందుకు గర్వంగా ఉన్నాం. అలాంటి తెలుగు భాష కోసం జీవితాంతం పోరాడి నిలబెట్టిన వ్యక్తి గిడుగు రామ్మూర్తి. ఆయనకు ఘనమైన నివాళులర్పించి తద్వారా జాతిలో స్ఫూర్తిని నింపే బాధ్యత తీసుకుందాం. త్యాగాలు చేస్తేనే జాతి గుర్తుపెట్టుకుంటుంది. అప్పుడే మనం చేసే పనికి కూడా ఫలితం వస్తుంది.

అలాంటి మహనీయుడు గిడుగు రామ్మూర్తి.మన తెలుగు భాషకు ఘనమైన చరిత్ర ఉంది. దేశంలో అత్యధికులు మాట్లాడే భాషలో నాలుగో భాష తెలుగుభాష. 10 కోట్ల మంది మాట్లాడే భాష తెలుగు కావడం గర్వకారణం. హిందీ, బెంగాళీ, మరాఠీ తర్వాత ఎక్కువ మంది మాట్లాడే భాష తెలుగుభాష. అమెరికా లాంటి దేశంలో తెలుగు 11వ భాష అంటే అది తెలుగువారి సత్తా. ఇంగ్లీష్ వస్తేనే మనకు ఉద్యోగాలు, డబ్బులు వస్తాయని భావిస్తున్నారు. ఇటీవల ఈ తరహా పిచ్చి పెరిగింది.

ఒక్కోసారి మోసాలు చేస్తున్నారు. అలాంటి అపోహలు నమ్మవద్దు. బాల్యంలో మనమందరం ఎలిమెంటరీ స్కూల్లో చదువుకున్నాం. నాడు ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరిగింది. అయినప్పటికీ విదేశాల్లో రాణిస్తున్నారు. దేశంలో అనేక మంది ఎన్నో ప్రయత్నాలు చేసి మాతృభాషలోనే చదవడం ద్వారా విజ్ఞానాన్ని అర్జించవచ్చని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని స్పష్టం చేస్తున్నారు. ఇంగ్లీష్ నేర్చుకోవాలి. ప్రపంచంలోనే అగ్రజాతిగా తెలుగుజాతి తయారవ్వాలన్నది మనందరి ప్రగాఢ ఆకాంక్ష..అవుతాం. అనుమానం లేదు.

ప్రపంచంలో ఏదేశానికి వెళ్లినా ఎక్కువ సంపాదన సంపాదించేది భారతీయులు. అందులో తెలుగువారు 30 శాతం. అది తెలుగుజాతికే గర్వకారణం. తెలుగే చదువుకొని తర్వాత సంపాదన కోసం ఇంగ్లీష్ నేర్చుకున్నారు. ఇక్కడుండే తెలుగువారి కంటే విదేశాల్లోని తెలుగువారికి తెలుగు జాతన్నా, తెలుగు సంప్రదాయాలన్నా, నాగరికత అన్నా, సంస్కృతి అన్నా ఎక్కువ అభిమానం. స్థానికంగా ఉండే తెలుగువారు కూచిపూడి మర్చిపోయారు కానీ అమెరికాలో ఉండేవారు మాత్రం మరిచిపోలేదు. దగ్గరున్న మనం మర్చిపోతున్నాం. విదేశాలకు వెళ్లిన వారికి మాత్రం సంస్కృతి, సంప్రదాయాలు అంటే వల్లమాలిన అభిమానం.

తెలుగు కోసం గిడుగు రామ్మూర్తి పంతులు గారు




పోరాటం చేశారు. ఆ తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాముల కృషిని మరవలేం. తెలుగు రాష్ట్రం వచ్చిందంటే పొట్టిశ్రీరాములు వల్లే. మదరాసీలుగా పిలువడిన మనం తెలుగుదేశం పార్టీ స్థాపన తర్వాత తాము మదరాసీలం కాదు తెలుగువారం ఒకరున్నాం అని తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు నందమూరి తారకరామారావు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయలు అభివర్ణించారు. తెలుగు భాష కోసం సీపీ బ్రౌన్ లాంటి విదేశస్తులు ఎంతో కృషి చేశారు.

తెలుగును అభిమానించారు. నేర్చుకున్నారు. తెలుగును ప్రమోట్ చేసే పరిస్థితికి వచ్చారు. తెలుగు భాషను ప్రమోట్ చేయడంలో ఎన్టీఆర్ తర్వాతే ఇంకొకరు వస్తారన్న విషయం గమనించాలి. తెలుగు భాషను కాపాడటం కోసం, తెలుగు భాష వ్యాప్తి కోసం పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించి పెద్దఎత్తున ప్రయత్నం చేశారు.

ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం మైసూర్ లో ఉంటే ఏపీలో పెట్టాలని పోరాడి నెల్లూరు జిల్లా వెంకటాచలం ప్రాంతానికి మార్పించాం. తెలుగు భాషాభివృద్ధి కోసం 2016 సెప్టెంబర్ 14న తెలుగు దేశం పార్టీ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది కార్యక్రమాలు చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు గత 5 ఏళ్ల కాలంలో ఉన్న ప్రభుత్వం ఇంగ్లీష్ నేర్చుకుంటేనే జీవితం అన్నట్లుగా మార్చేసింది.

భారతదేశంలో ఏపీ ప్రథమస్థానంలో ఉండాలన్న ధ్యేయంతో, ధృడ సంకల్పంతో ముందుకు వెళ్దాం. నాలెడ్జ్ ఎకానమీలో ఇవన్నీ సాధ్యం. పేదరిక నిర్మూలన, ఆర్థిక అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉంది. నేను తెలుగు వాడిని, నాది ఆంధ్రప్రదేశ్ అని గర్వంగా చెప్పే రోజు వస్తుంది. రాబోయే తరాలకు ఆదర్శంగా ఉండేలా, రాబోయే రోజుల్లో ప్రపంచం గర్వపడే విధంగా రాజధాని అమరావతి నిర్మాణం అవుతుంది.

3

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 30, ఆగస్టు 2024

# నా ఇల్లు ఇల్లీగల్‌గా ఉంటే కూల్చివేయాలి

- రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి





హైదరాబాద్, మహానాడు: నా ఇల్లు ఇల్లీగల్‌గా ఉంటే కూల్చివేయాలి. నాకు టైమ్ ఇస్తే ఇంట్లో సామాన్ తీసుకుని బయటకి వెళ్తా. శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు నోటీసు ఇచ్చారు. ఇప్పటివరకు ఏ అధికారి కలవలేదు. నేను 2016-17 లో అమర్ సొసైటీలో ఒక నివాసాన్ని కొనుగోలు చేశాను. కొనుగోలు చేసినప్పుడు ఈ బిల్డింగ్ ఫ్లూ లో ఉంది అన్న సమాచారం నా దగ్గర లేదు. నా ఇల్లు బఫర్ జోన్ లో ఉందని, వాల్టా యాక్ట్ ప్రకారం నోటీసులు ఇచ్చారు. 1995లోనే ఈ లే ఔట్‌కి పర్మిషన్ వచ్చింది. బీఆరెస్ వాళ్ళు నా ఇంటిని పట్టుకొని రాజకీయం చేస్తున్నారు. గత పదేళ్ళలో ఎన్నో అక్రమాలు చేశారు.



## మంకీపాక్స్ ఆర్టీపీసీఆర్ కిట్

# ఆవిష్కరించిన చంద్రబాబు

- విశాఖ మెడ్ టెక్ జోన్‌లో కిట్ తయారీ అభినందనీయం
- మొట్టమొదటి దేశీయ మంకీపాక్స్ టెస్ట్ కిట్ విడుదల గర్వకారణం
- మేక్ ఇన్ ఏపీ బ్రాండ్ రాష్ట్రానికి రావడానికి ఈ కిట్ దోహదపడుతుం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి,మహానాడు: మంకీపాక్స్ వ్యాధి నిర్ధారణ కోసం పూర్తి స్వదేశీయంగా విశాఖ మెడ్ టెక్ జోన్‌లో ఆర్టీపీసీఆర్ కిట్ అభివృద్ధి చేయడం అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో మొట్టమొదటి ఆర్టీపీసీఆర్ కిట్ ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. విశాఖ మెడ్ టెక్ జోన్ సీఈఓ జితేంద్ర శర్మ, జోన్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు.

ఈ సందర్భంగా ఆర్టీపీసీఆర్ కిట్‌ను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కిట్ ను తక్కువ ధరతో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మెడ్ టెక్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి తెలిపారు. మెడ్‌టెక్ జోన్ భాగస్వామి ట్రాన్సాసియా డయాగ్నోస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎర్బామ్‌డెక్స్ మంకీపాక్స్ ఆర్టీ-పీసీఆర్ కిట్ పేరిట ఈ కిట్ రూపకల్పన చేసినట్లు సీఈఓ జితేంద్ర శర్మ సీఎంకు వివరించారు. ఈ కిట్ తయారీకి ఐసీఎంఆర్, కేంద్ర ప్రభుత్వ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ అర్గనైజేషన్ నుంచి అత్యవసర అంగీకారం లభించిందని తెలిపారు.

మంకీపాక్స్ నిర్ధారణకు దేశీయంగా మొదటి ఆర్టీపీసీఆర్ కిట్‌ను రూపొందించిన మెడ్ టెక్ జోన్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు అభినందించారు. మేక్ ఇన్ ఏపీ బ్రాండ్ రాష్ట్రానికి రావడానికి ఈ కిట్ దోహదపడుతుంది. ప్రభుత్వం నుండి మెడ్ టెక్‌జోన్‌కు అన్ని విధాలా సహాయ,సహకారాలు అందిస్తామన్నారు.

వినియోగదారులకు ఆర్థిక భారం లేకుండా త్వరలో సోలార్‌తో నడిచే ఎలక్ట్రానికి వీల్‌చైర్‌ను రూపొందించనున్నట్లు మెడ్ టెక్ జోన్ ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. తక్కువ ఖర్చుతో మన్నిక గల వైద్య పరికరాలను తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## రేవంత్ రెడ్డికి వట్టి నాగులపల్లిలో

# అక్రమ ఫార్మ్ హౌజ్

- దుర్గం చెరువు పరిధిలో ఉన్న సీఎం సోదరుడి ఇల్లు ఉంది
- ముందు అది కూల్చండి
- ఒవంత్ నియోజక వర్గం లోనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు లేక మూత
- రేవంత్ రెడ్డి రాష్ట్రం లో డైవర్ష న్ పాలిటిక్స్
- బీఆర్ఎస్ నేతలు డాక్టర్ కె .వాసుదేవ రెడ్డి ,డాక్టర్ బాలరాజు యాదవ్, మహేష్ రెడ్డి

హైదరాబాద్,మహానాడు: సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని సామాన్య జనం చర్చించుకుంటున్నారు. హైడ్రాకు సంబంధిన వార్తలే పతాక శీర్షిక న ఉంటున్నాయి. హైడ్రాకు మేము వ్యతిరేకం కాదు. మిగతా విషయాలు కూడా సీఎం పట్టించుకోవాలి. గురుకులాల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. కేసీఆర్ హయం లో గురుకులాల సంఖ్య వెయ్యి దాటింది.

రేవంత్ సర్కార్ ప్రభుత్వ గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తోంది. 38 మంది విద్యార్థులు గురుకులాల్లో ఇప్పటివరకు వివిధ కారణాలతో చనిపోయారు..అయినా గురుకులాల్లో పరిస్థితులు మారడం లేదు. సీఎం ,మంత్రులకు చీమ కుట్టినట్టయినా లేదు ..ఇంకా వారు మొద్దు నిద్రలోనే ఉన్నారు. చాలా రోజుల నుంచి మేము గురుకులాల స్థితిగతుల గురించి హెచ్చరిస్తూనే ఉన్నాం. తాజాగా గురుకులం లో విద్యార్థులను ఎలుకలు కరిచాయి.

ఇలా ఎంత కాలం విద్యార్థులు భాధ పడాలి? కేసీఆర్ హయంలో ప్రతి గురుకుల విద్యార్థిపై లక్షా 20 వేల రూపాయలు ఖర్చు చేశారు. రేవంత్ సర్కార్ లో సీన్ రివర్స్ అయింది. సీఎం రేవంత్ నియోజక వర్గంలోనే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు లేక మూతపడింది ..ఇంత కన్నా దారుణం ఉంటుందా ?

ప్రజా పాలన పడకేసింది. విద్యా శాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డే ఉన్నారు. ఆయన బిజీగా ఉంటే వేరొక్కరికి విద్యా శాఖ భాధ్యతలు అప్పగించాలి. గురుకులాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారించాలి.

డాక్టర్ బాలరాజు యాదవ్

సీఎం రేవంత్ గురుకులాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారు. కేసీఆర్ హయంలో కేసీఆర్ గురుకులాలను కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు కూడా అధ్వాన్నంగా తయారు అయ్యాయి. విద్య, వైద్యం పక్కన బెట్టి రేవంత్ రెడ్డి బుల్డోజర్ పాలన తెచ్చారు. ప్రియాంక గాంధీ యూపీలో బుల్డోజర్ పాలనను వ్యతిరేకిస్తున్నారు. ఇక్కడ



సమర్థిస్తారా ?

దుర్గం చెరువు పరిధిలో ఉన్న సీఎం సోదరుడి ఇల్లు ఉంది. అన్ని ఆధారాలు ఉన్నాయి. ముందు అది కూల్చండి. రేవంత్ రెడ్డికి వట్టి నాగులపల్లిలో అక్రమ ఫార్మ్ హౌజ్ ఉంది ముందు అది కూల్చండి.

..బుల్డోజర్ ముందు కాంగ్రెస్ నేతల అక్రమ కట్టడాల మీదకు వెళ్ళాలి

..హైడ్రా పేరుతో హర్యానా, కాశ్మీర్, మహారాష్ట్ర ఎన్నికలకు కాంగ్రెస్ నిధుల కోసం దాడులు జరిగుతున్నాయ్.

..మా ఎమ్మెల్యేల పైనే రాజకీయ దురుద్దేశం తో దాడులు జరుగుతున్నాయి.

..హైడ్రా పేరిట కాంగ్రెస్ కు ఫండ్ రేజింగ్ జరుగుతోంది.

..హైడ్రా దాడులు చేస్తే రుణ మాఫీ జరుగుతుందా ?

..మంత్రి సొంత ఊళ్ళో కూడా రుణ మాఫీ కాలేదు.

..రాష్ట్రానికి శనిలా రేవంత్ పాలన.

...ముందు ప్రజా సమస్యల పరిష్కారం గురించి ఆలోచించండి.

..రుణ మాఫీ చేయని రేవంత్‌కు హరీష్‌రావు రాజీనామా కోరే హక్కు ఎక్కడిది?



## సీజనల్ వ్యాధుల కట్టడిపై

# మంత్రి రాజనర్సింహ సమీక్ష

హైదరాబాద్,మహానాడు: రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సీజనల్ వ్యాధుల కట్టడిపై అన్ని జిల్లాల జిల్లా వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల, డెంగ్యూ కట్టడిపై హెచ్ఓడి, జిల్లా స్థాయిలో డిఎంహెచ్‌వోలు క్షేత్ర స్థాయిలో పర్యటించి తీసుకుంటున్న చర్యలపై నివేదిక సమర్పించాలని మంత్రి ఆదేశించారు.

ELISA TEST చేయకుండా RAPID TEST ద్వారా డెంగ్యూ వ్యాధిని నిర్ధారణ (కన్ఫర్మేషన్) చేసి ప్రజలను ఆందోళనలకు గురిచేసే ఆసుపత్రులను గుర్తించి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. డెంగ్యూ వ్యాధిపై జరుగుతున్న అసత్యపు ప్రచారం పై నిఘ పెట్టాలని మంత్రి ఆదేశించారు.

సీజనల్ వ్యాధుల కట్టడిలో భాగంగా ఇంటింటి జ్వర సర్వేని నిర్వహించి బాధితుల రక్త నమూనాలను సేకరించి వారికి మెరుగైన వైద్యాన్ని అందించేలా చర్యలు చేపట్టామన్నారు. సీజనల్ వ్యాధుల, డెంగ్యూ కేసులు ఎక్కువగా నమోదు అయ్యే హై రిస్క్ ప్రాంతాలను గుర్తించి నివారణ చర్యలను చేపట్టాలని మంత్రి ఆదేశించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి నీటి నిల్వ కుంటలలో, చెరువులలో ఆయిల్ బాల్స్ లను వెయ్యాలని మంత్రి అధికారులకు సూచించారు.

సీజనల్ వ్యాధుల కట్టడిలో భాగంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు సీజనల్ వ్యాధుల రిపోర్ట్ ను ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు అందించాలని మంత్రి అధికారులకు ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూపై ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలో తోపాటు నర్సింగ్ కాలేజీలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అవసరమైన అధునాతన ఎక్విప్మెంట్ సమకూర్చడంపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలలతో పాటు నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన కు, అధునాతన ఎక్విప్మెంట్ సమకూర్చడం పై దృష్టి సారించాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ వాసుదేవరావు ను ఆదేశించారు.


అనంతరం, రాష్ట్రంలో జరుగుతున్న జీవన్‌దాన్ కార్యక్రమంలో భాగంగా అవయవ మార్పిడి పై చర్చించారు. జీవన్ దాన్ కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రోత్సహించేలా అవగాహన చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జీవన్ దాన్ కార్యక్రమం లో భాగంగా అవయవ మార్పిడి పై రూపొందించిన అంశాలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్ వి కర్ణన్, TGMSIDC - MD హేమంత్ వాసుదేవ్ రావ్ , రాష్ట్ర ప్రజారోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ కుమార్, డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ వాణి, వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంస్కారహీనుడికి టీటీడీ పాలకమండలి

# బోర్డులో పదవా? సిగ్గు సిగ్గు!

(సువేరా)



జరుగుతున్న కొన్ని పరిణామాలను చూస్తుంటే ఆరెస్సెస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) వాళ్లకు ఆంధ్రులంటే కనీసం మనుషులుగా కనబడడంలేదా? అనే సందేహం వస్తోంది.

ఆ ఆరెస్సెస్ చూపించిన బాటలోనే బీజేపీ నడుస్తుంది అనేది జగమెరిగిన సత్యం కదా!

ఎవరైనా ఒక యజమాని గనక తన ఇంట్లో గజ్జికుక్కనో, పిచ్చి



కుక్కనో పెంచుకుంటే బయటవాళ్లకు ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందీ ఉండదు, కానీ ఆ యజమాని ఆ పిచ్చికుక్కను.. గజ్జికుక్కను ఊళ్ళోవాళ్ళు అందరూ తనని గౌరవించినట్లే, నా కుక్కను కూడా గౌరవించాలని రోడ్డు మీదకు వదిలితే మాత్రం జనం ఆ యజమానిమీద తిరగబడతారు.

అసలు విషయానికివస్తే, రాబోయేరోజులలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టీటీడీ బోర్డుని నియామకం చేయబోతోంది కదా! ఆ బోర్డులో బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి అనే ఒక అసాంఘిక కుసంస్కార వ్యక్తి పేరును ఆరెస్సెస్ సిఫార్సు చేస్తూ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి లేఖ పంపినట్లు ఒక విశ్వసనీయ సమాచారం అందుతోంది. ఇతను గతంలో అమరావతి విషయంలో, అమరావతి రైతుల ఇళ్లల్లోని మహిళల విషయంలో చాలా కారుకూతలు కూచిన సంగతి ప్రపంచానికి మొత్తానికి తెలుసు.

ఆ సమయంలో ఇతను కేంద్రంలోని కొందరు బీజేపీ పెద్దల అండదండలు చూచుకుని ఇష్టానుసారం రెచ్చిపోతూ మాట్లాడుతుంటే, ఒక టీవీ ఛానెల్ డిబేట్ లో చెప్పుదెబ్బలు తిన్న సంగతి కూడా ప్రపంచం మొత్తం చూచింది. ఇతను ట్విట్టర్లో ఉద్దేశపూర్వకంగానే, అప్పటి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న వైఎస్సార్సీపీ మద్దతు చూచుకుని, వైఎస్ జగన్ ప్రాపకం పొందడంకోసం.. అతనిలో ఒక కులంపట్ల ఉన్న ద్వేషాన్ని వెళ్లగక్కుతూ "కమ్మ లంజలు" అని ట్విట్టర్లో కమ్మకులానికి చెందిన ఆడవాళ్లను కించపరుస్తూ సంస్కారహీనంగా అవాకులుచవాకులూ పేలాడు, ఇది కూడా అందరికీ తెలిసిందే.!

ఇతను గతంలో అనంతపురం జిల్లాలో వామపక్షపార్టీలో విద్యార్థినాయకుడుగా ఉంటూ ఏమేమిచేసాడో, తరువాత అక్కడ ఇతను చేసిన నేరాలపై ఎన్నెన్ని కేసులు ఉన్నాయో ఆ జిల్లాలో ఇతని చరిత్ర మొత్తాన్ని ఎవరిని అడిగినా చెబుతారు, ఆ జిల్లాలో మహిళలపట్ల ఇతను ఎలా ప్రవర్తించాడో కూడా అందరూ చెబుతారు.

అలాంటి చిల్లరగాడిని నేరస్తుడిని, హైందవమతంలోని స్త్రీలను హేళనచేసే ఇలాంటి కులకుష్టు రోగిని, ఇలాంటి అప్రాచ్యపు వెధవను, ఇలాంటి కుసంస్కారపు బుద్ధిహీనుడిని.. ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన కలియుగదైవమైన శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి సభ్యుడిగా నియమించాలని ఆరెస్సెస్ సిఫార్సు చేయడం సిగ్గుచేటు.

మరి ఈపరిస్థితులలో ఈ విషయంలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , జనసేన పార్టీ అధినేత ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

వీలైనంతమేరకు నూటికి తొంభైతొమ్మిది శాతం ఇలాంటి తప్పుడు సిఫార్సులను ఆమోదం జరగడానికి వీల్లేదు. చంద్రబాబు నాయుడు- పవన్ కళ్యాణ్ - లోకేష్ ఎట్టిపరిస్థితుల్లోనూ ఒప్పుకోరు, ఆమోదించరు. ఒకవేళ గనక.. కూటమిధర్మం- సింగినాదం జీలకర్ర అంటూ ఆరెస్సెస్ సిఫార్సుచేసే ఇలాంటి వ్యక్తులకు, మరీ ముఖ్యంగా సోమూ వీర్రాజు, జీవీఎల్ నరసింహారావు, విష్ణువర్ధన్ రెడ్డి లాంటి విషపురుగులకు ఏవైనా పదవులు ఇస్తే మాత్రం.. రాష్ట్రంలో ప్రజలు మొఖాన ఉమ్మేస్తారు.

కార్యకర్తలలో తిరుగుబాటు వస్తుంది, ప్రభుత్వం నవ్వులపాలు అవుతుంది అని గమనించాల్సినవాళ్లు గమనిస్తే మంచిది. మరీ ముఖ్యంగా ఆరెస్సెస్ ఆంధ్రప్రదేశ్‌లో కనీసం కొద్దిపాటి సంస్కారాన్నైనా ప్రదర్శిస్తే, వాళ్లకు సమాజంలో గౌరవమూ విలువ ఉంటాయి. దేశంలో సనాతన ధర్మాన్ని హిందూమతాన్ని రక్షిస్తామంటూ ఉద్భవించిన ఆరెస్సెస్ గనక బరితెగించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మా ప్రాణాలకు ప్రాణమైన అత్యంత ప్రాచుర్యము ప్రాముఖ్యత పవిత్రమైన హిందూదేవాలయాలలో ఇలాంటి పిచ్చివేషాలకు అసాంఘిక చర్యలకు పూనుకుంటుంటే మాత్రం.. వాళ్లను అనునిత్యం సోషల్ మీడియా ద్వారా బజారుకి ఈడ్చుడం ఖాయం.

నిర్ణయించుకోవాల్సింది ఆరెస్సెస్ బీజేపీలే.!

- శుభం భూయాత్

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 30, ఆగస్టు 2024

# జిల్లాలకు హైడ్రా విస్తరించాలి

- హైడ్రా పనితీరుపై హర్షం వ్యక్తం చేసిన ఎంపీ అనిల్
- హైడ్రాకు తన ఎంపీ లాడ్స్ నుంచి 25 లక్షల రూపాయలు కేటాయిస్తూ లేఖను కమిషనర్ రంగనాథ్‌కు అందజేసిన అనిల్ యాదవ్
- బుద్ధభవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసిన ఎంపీ అనిల్ యాదవ్



**హైదరాబాద్,మహానాడు:**

నగరంలోనీ చెరువులు కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా ఏర్పాటు చేశారు. దానికి కమిషనర్‌గా మంచి అధికారిగా పేరున్న రంగనాథ్‌ను నియమించారు. హైడ్రా పనితీరు అభినందిస్తూ.. హైడ్రా కు ఎంపి లాడ్స్ నిధుల నుంచి 25 లక్షల రంగనాథ్ కు అందజేశాం.

పదేళ్లు అధికారంలో అన్న కేసిఆర్ హైదరాబాద్ మహానగరం గా తీర్చి దిద్దుతం అన్నారు. కానీ హైదరాబాద్ లోని అన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయి. కనీసం ఒక్క చెరువును కూడా కాపాడలేక పోయారు.. సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్ తరాల గురించి అలోచించి.. హైదరాబాద్ అద్భుతమైన నగరంగా ఉండాలని కీలక నిర్ణయం తీసుకున్నారు.

రాజకీయాల కోసం హైడ్రా అని కొందరు విమర్శలు చేస్తున్నారు. ఇది హైదరాబాద్ అభివృద్ధి కోసం చేస్తున్నారు. అనేక నగరాల్లో నీటి కొరత ఏర్పడుతుంది. అటువంటి ఇబ్బందులు రావద్దు అని ఈ కార్యక్రమం ప్రభుత్వం చేస్తుంది. పదేళ్ల కింద అనేక చెరువులు నిండు కుండల ఉండేది. అక్రమ కట్టడాలు చేపట్టిన వారు ఎవరు అయిన హైడ్రా వదిలిపెట్టదు.

డ్రగ్స్ నివారణ విషయంలో కూడా సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. హైడ్రా ను ఇతర జిల్లాలలో కూడా అమలు చేయాలని వినతులు ప్రభుత్వానికి అందుతున్నాయి. జిల్లాలకు హైడ్రా విస్తరించాలి. హైడ్రాకు పూర్తి మద్దతు ఇస్తున్నాం.

### నేతన్నకు చేయూత పథకం కింద

# 90 కోట్లు నిధులు విడుదల

- గత ప్రభుత్వం నేతన్నకు చేయూత కింద బకాయి పెట్టిన నిధులతో సహా ఎలాంటి బకాయిలు లేకుండా నిధుల విడుదల
- గత ప్రభుత్వం నేతన్నలకు చేసింది గోరంత, చెప్పుకునేది కొండత
- నేత కార్మికుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకే ఈ రోజు ఎలాంటి బకాయిలు లేకుండా నిధులు మొత్తం విడుదల చేశాము
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**హైదరాబాద్, మహానాడు:**

చేనేత కార్మికులలో పొదుపు మరియు భద్రతా భావాన్ని పెంపొందించుటకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధులతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా ముఖ్యమంత్రి గారి చొరవతో ఏకమొత్తంగా 90 కోట్లను నేతన్నకు చేయూత కింద ఈ రోజు విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ పథకం సెప్టెంబర్ 2021 నాడు మొదలై ఆగస్టు 2024 న ముగియనుందని, ఈ నిధుల విడుదల ద్వారా 36,133 మంది చేనేత కార్మికులు లబ్ధిపొందుతారని తెలిపారు. ఈ పథకంలో చేనేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులు తమ నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమచేసినట్లైతే ప్రభుత్వం తమ వాటాగా 16 శాతంను పొదుపుఖాతాలో జమచేయడం జరుగుతుందని, ఈ మొత్తాలను వడ్డీతో సహా 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే లబ్ధిదారులకు చెల్లించడం జరుగుతుందని జరుగుతుందని మంత్రి తెలిపారు.

దీనివలన ఒక్కొక్క చేనేత కార్మికుల 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే వడ్డీతో సహా సుమారుగా రూ. 60,000 నుండి 1,29,000 వరకు లబ్ధిపొందనున్నారని,.గత ప్రభుత్వం నేతన్నలను పట్టించుకోకుండా బకాయిపెట్టి వారి నోట మట్టికొట్టిందని, కానీ మా ప్రభుత్వము అధికారములోకి రాగానే పథకం ముగిసే సమయానికి ముందే గత ప్రభుత్వం పెట్టిన బకాయిలతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా నేతన్నలకు సామాజిక భద్రత కలిగించాలనే ఉద్దేశ్యంతో నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.

మా ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడు కట్టుబడి ఉందని చెప్పడానికి ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే అని మంత్రిగారు పేర్కొన్నారు. చేనేత కార్మికులు పడే కష్టానికి ఎలాంటి నష్టం కలగకుండా వారికి సరైన ప్రతిఫలం అందేలా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా ఈ రంగంలో మరింత అభివృద్ధి సాధించి, తద్వారా చేనేత కార్మికులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే మా లక్ష్యమని మంత్రి తెలియజేశారు.

# తెలంగాణలో 55 లక్షలకు పైగా సభ్యత్వాల లక్ష్యం

- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్ రావు



**హైదరాబాద్,మహానాడు:**

భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా మరోసారి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది.సెప్టెంబరు 2వ తేదీన ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు. సెప్టెంబరు 3వ తేదీన తెలంగాణలో కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షలకు పైగా పార్టీ సభ్యత్వాలను స్వీకరించే లక్ష్యంతో ముందుకెళ్తాం.సెప్టెంబరు 4, 5 వ తేదీల్లో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుంది. సెప్టెంబరు 6వ తేదీన మండలాల వారీగా లాంచింగ్ ప్రోగ్రాం ఉంటుంది. ఆక్టోబరు 2 నుంచి 25 వరకు క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంపై క్యాంపెయినింగ్ నిర్వహిస్తాం.

తెలంగాణలో గతంలో 11 లక్షల 85వేల సభ్యత్వాలు ఉండేవి. ఈసారి ప్రతి బూత్ లో 200 పై చిలుకు సభ్యత్వాలు స్వీకరించాలని లక్ష్యం నిర్దేశించుకున్నాం.ప్రపంచంలోనే 12 కోట్ల సభ్యత్వాలతో కమ్యూనిస్టు పార్టీ చైనా రికార్డును బద్దలు కొట్టింది భారతీయ జనతా పార్టీ మాత్రమే. మరోసారి బిజెపి నెలకొల్పిన రికార్డును తిరగరాసేలా దేశ వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తాం.

తెలంగాణ రాష్ట్రంలో మెంబర్ షిప్ డ్రైవ్ కోసం ఆరుగురు సభ్యులతో కూడిన కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నాం.ఆగస్టు 30 నాగోల్ శివారులో సంయుక్త మోర్చాలు, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదుకు సంబంధించి వర్క్ షాప్ నిర్వహిస్తాం.

నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణకు గత పదేళ్లలో 9.50 లక్షల కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి చేసింది. తెలంగాణ ప్రజలు బిజెపి పై దృఢమైన నమ్మకంతో ఉన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 8 సీట్లలో విజయం అందించారు.

**బిజెపి సభ్యత్వం తీసుకునేందుకు 4 మార్గాలు ఉన్నాయి.**

1) 88 00 00 2024 కు మిస్డ్ కాల్,

2) నమో యాప్/ వెబ్ సైట్, 3) QR కోడ్,

4) మెంబర్ షిప్ ఫారమ్. తెలంగాణలోనూ బిజెపి అతిపెద్ద పార్టీగా ఆవిర్భావించేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరుతున్నాం.. దేశం కోసం, ధర్మం కోసం పాటుపడే భారతీయ జనతా పార్టీలో చేరండి. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణంతో పాటు అనేక దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను నరేంద్ర మోదీ ప్రభుత్వం పరిష్కరించింది. మోదీ పాలనలో భారత్ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద, బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగింది.

### విచారణాధికారిగా సీసీఎస్ ఏసీపీ

# స్రవంతీ రాయ్ నియామకం

- జెత్వానీ కేసులో విచారణకు స్రవంతి రాయ్
- ఎందుకు అరెస్టు చేశారో ఆరా తీస్తాం.
- ఆ రోజు ఎవరెవరి పాత్ర ఎంతవరకు ఉందో దర్యాప్తులో తేలుతుంది
- నాలుగైదు రోజుల్లో విచారణ పూర్తవుతుంది
- సీపీ రాజశేఖర్ బాబు



**విజయవాడ,మహానాడు:**

నటి కాదంబరి జెత్వానీకి వైసీపీ టార్చర్ వ్యవహారంపై విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నటి జెత్వానీ కేసులో ఐపీఎస్ అధికారుల పాత్ర ఉందంటూ కథనాలు వస్తున్నాయని, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు వివరాలు పరిశీలిస్తున్నామని వెల్లడించారు. డీజీపీ ఈ కేసు వివరాలపై ఆరా తీశారని పేర్కొన్నారు.

"స్రవంతి రాయ్ అనే అధికారిని విచారణ కోసం నియమించాం. బాధితురాలితో మాట్లాడి పూర్తి వివరాలు తీసుకుంటాం. చీటింగ్ కేసులో నటితో పాటు కుటుంబం మొత్తాన్ని ఎందుకు అరెస్టు చేశారో ఆరా తీస్తాం. ఆ రోజు ఎవరెవరి పాత్ర ఎంతవరకు ఉందో దర్యాప్తులో తేలుతుంది. నాలుగైదు రోజుల్లో ఈ విచారణ పూర్తవుతుంది. మొత్తం ఈ కేసులో అన్ని కోణాల్లో సాంకేతికతతో ఆధారాలు సేకరిస్తాం. నివేదిక రూపంలో డీజీపీకి అందచేస్తాం. ఐపీఎస్‌ల పాత్ర ఉన్నట్లు తేలితే డీజీపీ చర్యలు తీసుకుంటారు" అని సీపీ రాజశేఖర్ బాబు స్పష్టం చేశారు.

# ఇండస్ట్రియల్ పార్కులలో సమస్యల పరిష్కారానికి చర్యలు

- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్
- ఓర్వకల్లు, కొప్పర్తి, చిత్తూరు, తిరుపతి, విజయవాడ, గుంటూరు, పుట్టపర్తి, అనంతపురం పారిశ్రామిక పార్కులపై రివ్యూ



**మంగళగిరి,మహానాడు:**

రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ పార్కులలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరి లోని ఏపీఐఐసీ కార్యాలయంలో తిరుపతి, చిత్తూరు, విజయవాడ, గుంటూరు, కర్నూలు, కడప, పుట్టపర్తి, అనంతపురం ఇండస్ట్రియల్ పార్కుల జీ.యంలు, జెడ్.యంలతో మంత్రి టి.జి భరత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓర్వకల్లు, కొప్పర్తితో పాటు ఇతర ఇండస్ట్రియల్ పార్కుల స్థలాలపై ఆరా తీశారు. ఏ పార్కులో ఎంత ల్యాండ్ ఉందో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఇండస్ట్రియల్ పార్కు స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చూసుకోవాలన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు. దీంతోపాటు ఏపీఐఐసీ భూముల కోర్టు కేసులపై మంత్రి వివరాలు అడిగారు. పార్కుల వద్ద ఆర్చ్ ఏర్పాటుచేసి ఎంత విస్తీర్ణం ఉందో వివరాలతో పాటు, మ్యాప్ పెట్టాలని సూచించారు.

ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేస్తేనే పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఏపీకి వస్తున్నారన్నారు.

### విశాఖ-చెన్నై పారిశ్రామిక నడవా అభివృద్ధి

# పనులను వేగవంతం చేయాలి : సిఎస్

**అమరావతి,29 ఆగస్టు,మహానాడు:**



విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు సంబంధించి రహదారుల విస్తరణ,పరిశ్రమలకు అవసరమైన భూమి, విద్యుత్, రహదారులు, నీటి వసతి వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనలో వేగవంతంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమలు, ఎపిఐఐసి, ఎపిఆర్డిసి, ఎపిట్రాన్స్కో తదితర విభాగాల అధికారులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు.

గురువారం రాష్ట్ర సచివాలయంలో విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి ప్రోగ్రామ్ కు సంబంధించిన 5వ స్టీరింగ్ కమిటీ సమావేశం సిఎస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర పారిశ్రామికా భివృద్ధికి అత్యంత ప్రతిష్టాత్మకమైన విశాఖపట్నం-చెన్నైఇండస్ట్రియల్ కారిడార్లో ఏర్పాటు అవుతున్న వివిధ పరిశ్రమలు,కంపెనీలకు అవసరమైన భూమి,మెరుగైన రహదార్లు,విద్యుత్,నీరు వంటి మౌలిక సదుపాయాలను సకాలంలో కల్పించడం ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పనులు వేగవంతం చేసేందుకు వీలుగా నెలవారీ,పనివారీగా భౌతిక,ఆర్థిక లక్ష్యాల ప్రగతి నివేదికలను సిద్దం చేసి సమర్పిస్తే ఈనివేదికను ఆసియా అభివృద్ధి బ్యాంకుకు సమర్పించి సకాలంలో మిగతా నిధులు మంజూరయ్యేలా చూస్తామని సిఎస్ చెప్పారు.

విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక నడవాకు సంబంధించి ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఎడిబి)నిధులకు రాష్ట్ర ప్రభుత్వ వాటాలుగా ఇప్పటి వరకూ ఎపిఐఐసి,ఎపి ఆర్డీసి,ఎపి ట్రాన్స్కో,జివిఎంసిలకు మంజూరు చేసిన నిధులు,ఇప్పటి వరకూ జరిగిన పనుల ప్రగతిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించారు.రాష్ట్రాన్ని పారిశ్రామికంగా మరింత ముందుకు తీసుకువెళ్ళేందుకు విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఎంతో కీలకమైనదని కావున ఇందుకు సంబంధించిన పనులన్నీ వేగవతంగా నిర్వహించాలని సిఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ దేశంలో 11 ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు కాగా వాటిలో మూడు ఆంధ్రప్రదేశ్‌తో అనుసంధానమై ఉన్నాయని అవి విశాఖపట్నం-చెన్నై,చెన్నై-బెంగుళూరు,బెంగుళూరు-హైదరాబాదు ఇండస్ట్రియల్ కారిడార్లని తెలిపారు. విశాఖపట్నం -చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి సంబంధించిన పనుల భౌతిక, ఆర్థిక లక్ష్యాల ప్రగతిని,ఇతర అంశాలను ఆయన వివరించారు.

ఈసమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కమీషనర్ సిహెచ్. శ్రీధర్,ఎపి రోడ్డు డెవలప్మెంటె కార్పొరేషన్,ఎపి ట్రాన్స్కో,ఆర్థిక,పరిశ్రమలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. వర్చువల్‌గా రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్,ఎపిఐఐసి ఎండి అభిషిత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెసర కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

- మార్క్ ఫెడ్‌కు మంత్రి తుమ్మల ఆదేశాలు



**హైదరాబాద్,మహానాడు:**

రాష్ట్రంలో పెసర పంటను పండించిన రైతులకు మద్దతు ధర లభించేవిధంగా మార్క్ ఫెడ్ ద్వారా రేపటి నుంచి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి, పెసర పంటను కొనుగోలు చేయాలని మంత్రి మార్క్ ఫెడ్ అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రస్తుత వానాకాలంలో 64,175 ఎకరాలలో పెసర పంట సాగయిందని, 17,841 మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి రావచ్చని అంచనా వేయడం జరిగిందని మంత్రిగారు తెలిపారు.

ప్రస్తుతానికి 12 ప్రాంతాలలో పంటకోతకు వచ్చిందని మరియు మార్కెట్‌కు పెసర పంట అమ్మకానికి వచ్చే అవకాశం ఉందని గుర్తించినట్లు అధికారులు మంత్రిగారికి తెలియ జేయగా, ఆ ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటుచేసి, కొనుగోళ్ళను ప్రారంభించాలని ఆదేశించారు. రేపటి నుండి ఖమ్మం, సంగారెడ్డి, వికారాబాద్, సూర్యాపేట, నారాయణపేట, మహబూబాబాద్, కామారెడ్డి జిల్లాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు మార్క్ ఫెడ్ అధికారులు సన్నాహాలు పూర్తి చేసుకోవల్సిందిగా ఆదేశించారు.

అదేవిధంగా కొనుగోలు సెంటర్లలో రైతులకు మార్క్ ఫెడ్ ద్వారా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కనుక రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా నాణ్యత ప్రమాణాలను పాటించి పెసర పంటకు ప్రభుత్వ మద్దతు ధర రూ. 8,682 పొందవలసిందిగా మంత్రి విజప్తి చేశారు.

5
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ॥ శుక్రవారం 30, ఆగస్టు 2024

# ఈ కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలు

- **బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవిత**



అమరావతి,మహానాడు:
ఈ కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. నేతన్నలకు 365 రోజులూ పని కల్పించడమే సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆమెను ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు గురువారం కలిశారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, గడిచిన అయిదేళ్లలో చేనేత రంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. 2014-19లో తమ ప్రభుత్వం నేతన్నల అభ్యున్నతికి అమలు చేసిన అన్ని పథకాలనూ గత జగన్ ప్రభుత్వం నిలిపేసిందన్నారు. దీనివల్ల చేనేతకు ప్రోత్సాహం కరవై...నేతన్నలపై మోయలేని భారం పడిందన్నారు.

అదే సమయంలో ఉత్పత్తయిన వస్త్రాలకు మార్కెట్ సదుపాయం లేకపోవడంతో పెట్టిన పెట్టుబడి తిరిగి రాక, నేతన్నలు అప్పుల పాలయ్యారన్నారు. మరోసారి చంద్రబాబు అధికారంలోకి రావడంతో, చేనేతకు మంచి రోజులు వచ్చాయన్నారు. 2014-19లో అమలు చేసిన అన్ని పథకాలనూ మళ్లీ అమలు చేస్తామన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీని మినహాయించే అంశంపై త్వరలో ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు మంత్రి తెలిపారు.

ఏడాదిలో 365 రోజులూ పని కల్పించాలన్నదే చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యమన్నారు. చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ కామర్స్‌లో చేనేత వస్త్రాల విక్రయాలకు ఇప్పటికే ఆయా సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు చర్చించారన్నారు. విజయవాడలో నిర్వహించిన చేనేత వస్త్ర ప్రదర్శన పెద్ద ఎత్తున విజయం సాధించిందన్నారు. భవిష్యత్తులోనూ ఇటువంటి ప్రదర్శనలు రాష్ట్ర మంతటా నిర్వహించి, చేనేత ఉత్పత్తుల విక్రయాలకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

అంతకుముందు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి సవితకు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సభ్యులు పీఎం త్రినాథ్, టి.మోహన్ కృష్ణ, బి.ఆనందప్రసాద్ కె.కోటేశ్వరరావు, వి.పల్లపురాజు, ఫణికుమార్, పరమేశ్వరరావు, శేషయ్య నేత, దుర్గాప్రసాద్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




# అయిదేళ్లలో ఒక్కసారి కూడా ప్రభుత్వ పెద్దలు మా గోడు వినలేదు

- **మీరు మా వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవడం ఆనందంగా ఉంది**
- **పన్నుల భారం తగ్గించి స్టాంప్ డ్యూటీ రీ యింబర్స్‌మెంట్ అందించండి**
- **ముఖాముఖి సమావేశంలో మంత్రి లోకేష్‌కు ఐటి పరిశ్రమదారుల విన్నపం**

విశాఖపట్నం, మహానాడు:
గత అయిదేళ్లుగా మా సమస్యలు పట్టించుకున్న నాథుడే లేడు, ఒక్కసారి కూడా ప్రభుత్వ పెద్దలు మా వద్దకు రాలేదని ఐటి పరిశ్రమదారులు ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ ఐటి అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం నోవా టెల్ హొటల్‌లో మంత్రి లోకేష్‌తో గురువారం సాయంత్రం ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఐటి పరిశ్రమదారులు మాట్లాడుతూ... అయిదేళ్ల తర్వాత మా వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుంటున్నది మీరు మాత్రమే, మాకు ఎంతో ఆనందంగా ఉందంటూ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఐటి పరిశ్రమదారులు తమ సమస్యలను తెలియజేస్తూ... గత అయిదేళ్లుగా



విశాఖలో మిలీనియం టవర్స్, ఇతర ప్రాంతాల్లో 3 లక్షల చదరపు అడుగుల వర్క్ స్పేస్ ఖాళీగా ఉన్నా ఎవరికీ కేటాయించకుండా పాడుబెట్టారు.

ఐటి పరిశ్రమకు కొత్త ప్రభుత్వం పెద్దఎత్తున ప్రోత్సహకాలు ఇస్తున్నందున మరో 10లక్షల చదరపు అడుగులు అవసరం అవుతుంది. కాపులుప్పాడ లే అవుట్ ను అభివృద్ధి చేసి ఐటి పరిశ్రమలకు కేటాయించాలి. గత అయిదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి, ఇంధన చార్జీలు అధికంగా ఉన్నాయి, విపరీతంగా పన్నుల భారం మోపారు, స్టాంప్ డ్యూటీ రీ యింబర్స్ మెంట్ అందజేసి ఉపశమనం కలిగించాలి.

విశాఖ ఎయిర్ పోర్టులో నైట్ ల్యాండింగ్ పార్కింగ్ చార్జీలు మినహాయించాలి. రైల్వే జోన్‌ను సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలి. ఎవిజిసి పాలసీ తెచ్చి గేమింగ్, యానిమేషన్ రంగాలను ప్రోత్సహించాలి. డిజిటల్ ఇన్ ఫ్రా అభివృద్ధి చేసి, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కు కృషిచేయాలి, ఐటిలో తిరుపతిపై కూడా దృష్టి సారించాలి. విశాఖలో భూముల ధరలు విపరీతంగా ఉన్నాయి. రాయితీపై భూములను కేటాయించాలి. యువతలో కమ్యూనికేషన్ స్కిల్స్, ఎనలిటికల్ స్కిల్స్ పెంపుదలకు కృషిచేయాలి, కొత్త ఐటి పరిశ్రమల ఏర్పాటుకు సులభంగా అనుమతులు ఇచ్చే వ్యవస్థను ఏర్పాటుచేయాలని కోరారు.

### ఈడీబీ ద్వారా ఐటి సమస్యలను పరిష్కరిస్తాం: లోకేష్

సమర్థవంతులైన వ్యక్తులతో ఏపీ ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు (ఈడీబీ)ని ఏర్పాటుచేయబోతున్నాం. ఐటి పరిశ్రమదారులకు ఏ సమస్య వచ్చిన వారు వెంటనే సమస్యను పరిష్కరిస్తారని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. రాయితీపై భూకేటాయింపులపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. విద్యుత్, ఇతర పన్నుల భారాలపై సమీక్షించి ఉపశమనం కలిగిస్తాం. నైట్ పార్కింగ్ చార్జీల మినహాయింపుపై విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.

విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ఇంటర్నేషనల్ సర్వీసులను పెంచుతాం. సింగపూర్ తరహాలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కు కృషిచేస్తాం. తిరుపతిని ఎలక్ట్రానిక్స్ క్యాపిటల్‌గా అభివృద్ధి చేస్తాం. గతంలో టీసీఎల్, డిక్సన్, జోహో వంటి పరిశ్రమలను తెచ్చిన విధంగానే కొత్త పరిశ్రమలను అక్కడకు రప్పిస్తాం. రాష్ట్రంలో అతిపెద్ద టాక్స్ పేయర్ అయిన అమర్ రాజాను గత ప్రభుత్వం వేధించి ఇబ్బందులకు గురిచేసింది.

పరిశ్రమ దారుల్లో నమ్మకం పెంచేందుకు కృషిచేస్తాం. తిరుపతిలో కొత్తగా ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు రాబోతున్నాయి. ఎంఎస్ఎంఇ రంగాన్ని కూడా పెద్దఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ఈ రంగంలో ఏడాదికి 5లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఐటి రంగ ప్రముఖులు సహకరించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏపీ ఐటీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు శ్రీధర్ ప్రసాద్, ఇన్ఫోసిస్ ప్రతినిధి సురేష్, ఐటి కంపెనీల ప్రతినిధులు కార్తీక్, కిరణ్, మల్లిక, కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పసుపు, కుంకుమ, చీర పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



పిఠాపురం, మహానాడు:
శ్రావణ మాసం చివరి శుక్రవారం పిఠాపురంలోని శక్తి పీఠంశ్రీ పురుహూతిక అమ్మవారి ఆలయంలో వరలక్ష్మి వ్రతం పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, చీర ప్రసాదంగా అందిస్తారు. ఇందుకోసం అవసరమైన చీరలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంపించారు. ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ పూజలకు హాజరై పసుపు, కుంకుమ, చీరలు అందుకొనే సోదరీమణు లకు గురువారం ఆలయం వద్ద టోకెన్లు అందించారు. మహిళలు బారులు తీరి టోకెన్లు తీసుకున్నారు. మూడు బ్యాచులుగా పూజలు నిర్వహిస్తారు. ఆ పూజల్లో పాల్గొనేవారికి పసుపు, కుంకుమతో కూడిన చీరను అందిస్తారు. ఈ మూడు బ్యాచుల్లో పాల్గొనలేనివారికి టోకెన్ ప్రకారం అందించాలని హరిప్రసాద్ అధికారులకు సూచించారు. వీటి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సాగేందుకు భక్తులు సహకరించాలని హరిప్రసాద్ కోరారు.



# విపత్తుల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేస్తాం

- **తొమ్మిది విభాగాలతో సమావేశం నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్,మహానాడు:
రాష్ట్రంలో విపత్తులు సంభవించినప్పుడు వాటిని తట్టుకుని ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తగ్గించడానికి, ఆకస్మికంగా ఎదురయ్యే పరిస్థితులను సైతం ఎదుర్కొనేలా విపత్తుల నిర్వహణ వ్యవస్థను (డిజాస్టర్ మేనేజ్మెంట్) బలోపేతం చేస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరద కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, ఎస్. హరీష్, జాయింట్ సెక్రెటరీ, రెవెన్యూ (డిజాస్టర్ మేనేజ్మెంట్), హైడ్రా కమిషనర్ ఏ. వి. రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, మునిసిపల్, పంచాయతీరాజ్, ప్లానింగ్, వాతావరణ శాఖ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత తొలిసారిగా వరదలపై యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నామని తెలిపారు. వరదలతో సంబంధం ఉన్న ప్రతి విభాగం రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో వరదలపై కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతాలలో వరద ముప్పును తగ్గించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ తరపున ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.

వరదలు, కాలువలు, చిన్న డ్రైనేజీలనుంచి మొదలుకుని, హైరైజ్ భవనాల వరకు ఏ పరిస్థితి ఎదురైనా దానిని అధిగమించడానికి వీలుగా అధునాతన పరికరాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. అన్నీ విభాగాలు వరద ముప్పును ఎదుర్కోవడానికి కావలసిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని రావాలని త్వరలో దీనిపై మరోసారి సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు.

హైడ్రా పరిధిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరించారు. గతంలో 30 బృందాలు ఉండగా దాన్ని 70 కి పెంచామని అలాగే సిబ్బంది సంఖ్యను 1800 నుండి 3500 వరకు పెంచడం జరిగిందని వివరించారు.

దీనిపై మంత్రిగారు స్పందిస్తూ డిజాస్టర్ మేనేజ్మెంట్ కు సంబంధించి హైడ్రాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హైడ్రాకు కావలిసిన అధునాతన పరికరాలు అందిస్తామని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను పంపించాలని హైడ్రా కమిషనర్‌కి సూచించారు.

# విషజ్వరాల విజృంభణ

- **ప్రభుత్వ నిర్లక్ష్యం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం**



హైదరాబాద్,మహానాడు:
పడకేసిన పల్లె వైద్యం.. మంచమెక్కిన మన్యం.. సీజనల్ వ్యాధులతో జనం విలవిల.. ఊరంతా విషజ్వరాలే.. ఇలాంటి వార్తలను సమైక్య పాలనలో చూసేవాళ్లం. కాంగ్రెస్ పాలన పుణ్యమా అని నేడు ఏ పత్రిక చూసినా మళ్లీ ఆ వార్తలే కనిపిస్తున్నాయి.మలేరియా, డెంగీ, గన్యా వంటి విషజ్వరాలు రాష్ట్రవ్యాప్తంగా విజృంభిస్తుంటే పాలకులకు చీమకుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గం.

జ్వరాలతో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందంటే ప్రభుత్వ నిర్లక్ష్యం పరాకాష్టకు చేరిందని అర్థం. పాలన గాడితప్పడం, పారిశుద్ధ్యం పడకేయడంతో పల్లె, పట్టణం తేడా లేకుండా ప్రజలు రోగాల బారిన పడుతున్నరు. ప్రతి రెండు ఇండ్లలో ఒకరు వైరల్ ఫీవర్ తో వణికిపోతున్నరు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేక, డెంగీ కిట్స్ లేక రోగులు ప్రైవేటుకు వెళ్లి అప్పుల పాలవుతున్నారు.

ఇదంతా చూసీ చూడనట్లు ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ వ్యవహరిస్తుండటం శోచనీయం. తప్పుడు లెక్కలు విడుదల చేస్తూ, విషజ్వరాల కేసులను తక్కువ చేసి చూపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు.

ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి యుద్ధ ప్రాతిపాదికన చర్యలు తీసుకోవాలి. విషజ్వరాల కారణంగా ఏ ఒక్కరు ప్రాణం కోల్పోకుండా చూడాలి. విషజ్వరాలు విజృంభించిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యం అందించాలి. పల్లె, పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, డెంగీ కిట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

# గంజాయిపై ఉక్కుపాదం మోపండి

- **రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**



అమరావతి, మహానాడు:
రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగుతున్న గంజాయి సాగు, అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులను గురువారం రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. మంత్రిని గురువారం తాడేపల్లిలోని ఆమె క్యాంపు కార్యాలయంలో కలిసి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సెబ్‌ను రద్దు చేస్తూ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడంపై ఆనందం వ్యక్తంచేశారు. మద్యం, ఇసుక ద్వారా అక్రమ దందాను పాల్పడడానికి జగన్ ప్రభుత్వం కుట్ర పన్ని సెబ్ అనే వ్యవస్థను రూపొందించిందన్నారు. ఇందులో తమను పావులుగా ఉపయోగించుకుని గడిచిన అయిదేళ్లూ వేల కోట్ల రూపాయల్లో ఆక్రమార్జన దిగారన్నారు.

అధికారులుగా తమను పనిచేయకుండా కాళ్లు చేతులు కట్టేసి...అక్రమ ఇసుక తవ్వకాలు, మద్యం, నాటు సారా అమ్మకాలకు తెర తీశారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును, అమ్మకాలను తమపై ఒత్తిడి తీసుకొచ్చి, విధులు నిర్వర్తించనీయ్యలేదన్నారు. ఇపుడు చంద్రబాబు ప్రభుత్వం సెబ్‌ను రద్దు చేయడం వల్ల తమను బంధ విముక్తులను చేసిందన్నారు. ఇకపై తాము స్వేచ్ఛగా విధులు నిర్వహించుకునే అవకాశం కలిగిందన్నారు. ఇందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, తమది ప్రజా ప్రభుత్వమని,. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని తెలిపారు. గంజాయి, నాటుసారా అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని తనను కలిసిన చేసిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులకు స్పష్టం చేశారు. విచ్చలవిడిగా గంజాయి అమ్మకాల వల్ల యువత దారితప్పుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం జేఏసీ నేతలు...మంత్రి సవితమ్మను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బాబ్జీరావు, కార్యదర్శి నరసింహులు, కో చైర్మన్ మార్పు కోటయ్య, సూపరింటెండెంట్ లావణ్య, అసిస్టెంట్ కమిషనర్ స్వాతి, ఇన్‌స్పెక్టర్లు వర్మ, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 30, ఆగస్టు 2024

## చంద్రబాబు నాకు న్యాయం చేయాలి

- ముంబయి సినీనటి కాదంబరి జెత్వానీ



**ముంబయి,మహానాడు:**
ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, హెూంమంత్రి అనిత నాకు న్యాయం చేయాలి అని ముంబయి సినీనటి కాదంబరి జెత్వానీ కోరారు. వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్‌కు చాలామంది అమ్మాయిలతో ఎఫైర్ ఉంది.. అందుకే ఆయనను దూరం పెట్టా.. 2015లో విద్యాసాగర్ నాకు పరిచయమైంది. ఆ తర్వాత ఆయన పెళ్లి ప్రతిపాదన తీసుకొచ్చినా నేను తిరస్కరించా...

దీంతో నాపై దొంగ కేసు పెట్టారు.
ఈ కేసులో నన్ను, నా కుటుంబాన్ని హింసించిన పోలీసులను శిక్షించాలని ఆమె కోరారు.

# రాష్ట్రంలో క్రీడారంగానికి మంచిరోజులొచ్చాయి

- క్రీడాకారులు, కోచ్‌లు, స్పోర్ట్స్ అకాడమీలకు శుభదినాలు
- అంతర్జాతీయ వేదికలపై రాణించేందుకు శాప్ ద్వారా క్రీడాకారులకు ప్రోత్సాహం
- పేద క్రీడాకారులకు సహాయం కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్
- సీఎం గతంలో చేసిన కృషి వల్లే అంతర్జాతీయంగా తెలుగుతేజాలు రాణిస్తున్నారు
- రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



**విజయవాడ, మహానాడు:**
రాష్ట్రంలో క్రీడారంగానికి మంచిరోజులొచ్చాయని, జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలియ జేస్తున్నానని.. హాకీ క్రీడ ద్వారా దేశానికి కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని జాతీయ క్రీడాదినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

పేర్కొన్నారు. జాతీయ క్రీడాదినోత్సవ వేడుకలు గురువారం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరిగాయి. రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ధ్యాన్‌చంద్ స్ఫూర్తిగా తీసుకొని యువత ఏదో ఒక ఇష్టమైన క్రీడను ఎంచుకొని.. అందులో రాణించేందుకు శాయ శక్తులా కృషిచేసి రాష్ట్రానికి, దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిపెట్టాలని పిలుపునిచ్చారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రీడలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని.. ఇప్పుడు రాష్ట్రంలో క్రీడారంగానికి మంచిరోజులొచ్చాయని అన్నారు. వేడుకల్లో భాగంగా తొలుత మంత్రి క్రీడారంగ ప్రముఖులతో కలిసి మేజర్ ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా క్రీడా కాన్వాస్‌పై సంతకాలు చేశారు. వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, క్రీడాకారులు, క్రీడల ఔత్సాహికులతో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేయించారు. చురుకైన, ఆరోగ్యకర జీవనశైలిని పెంపొందించడానికి నా ఫిట్‌నెస్, ఆరోగ్యం కోసం రోజూ 30 నిమిషాలు కేటాయిస్తాను.. నా కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారిని ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండేలా ప్రోత్సహిస్తాను.. అంటూ ప్రతిజ్ఞ చేయించారు.

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతో పాటు శారీరకంగా దృఢంగా ఉండేందుకు ఫిట్‌నెస్‌పైనా దృష్టిసారించాలని.. రోజులో కనీసం 30 నిమిషాలు ఇందుకు కేటాయించాలని సూచించారు. 2014-19 మధ్యకాలంలో రాష్ట్రంలో క్రీడారంగ అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు అమలు చేశామని, ఇప్పుడు మళ్లీ రాష్ట్ర క్రీడారంగానికి, క్రీడాకారులకు, కోచ్‌లకు, స్పోర్ట్స్ అకాడమీలకు మంచిరోజులు వచ్చాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చొరవవల్లే రాష్ట్రానికి చెందిన ఎందరో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై తమ సత్తాచాటి, పేరు తెచ్చారన్నారు. క్రీడలపట్ల ఆసక్తిచూపే వారికి శాప్ నుంచి పూర్తి సహాయసహకారాలు ఉంటాయని.. ఔత్సాహికులు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు.

ఖేల్ ఇండియా, ఇతర కార్యక్రమాల ద్వారా కేంద్రం నుంచి కూడా సహాయసహకారాలు అందుకొని మైదానాల అభివృద్ధికి, క్రీడాసామగ్రిని సమకూర్చుకోవడం, అత్యుత్తమ శిక్షణ తదితరాలకు కృషిచేయనున్నట్టు తెలిపారు. త్వరలో క్రీడారంగంపై ముఖ్యమంత్రి సమీక్ష చేయనున్నారని.. పేద క్రీడాకారులకు ఆర్థికంగా సహాయసహకారాలు అందించేందుకు రూ. 2 కోట్ల నుంచి రూ. 5 కోట్ల వరకు కార్పస్‌ఫండ్ ఏర్పాటుచేసే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు వెల్లడించారు. శాప్ ద్వారా పేద క్రీడాకారులను గుర్తించి వారికి సరైన శిక్షణ, కిట్లను అందించేందుకు తన నెల జీతం రూ. 3,16,000ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి విరాళంగా ప్రకటించారు.

### ఒడుదొడుకులను ఎదుర్కొని నిలిచి గెలవాలి: పీవీ సింధు

తెలుగుతేజం, బ్యాడ్మింటన్ అంతర్జాతీయ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ అందరికీ జాతీయ క్రీడాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని.. ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యమివ్వాలని మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో ఏదో ఒక క్రీడను ఎంపిక చేసుకొని కష్టపడి సాధన చేసి ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. కష్టపడితే దేన్నయినా సాధించగలమని.. లక్ష్యాన్ని చేరుకోవడంలో ఒడుదొడుకులు ఎదురవుతాయని.. వాటిని అధిగమిస్తూ విజయం దిశగా ముందుకు సాగాలని, తన కెరీర్ లోనూ ఆటుపోట్లు ఎదురయ్యాయని పేర్కొన్నారు. ఏదో ఒకసారి ఓటమి ఎదురవుతుందని..అంతటితో ఆగిపోకుండా నిబద్ధత, క్రమశిక్షణతో కష్టపడి ముందుకెళితే తప్పక విజయం సొంతమవుతుం



దన్నారు. వ్యాయామం ప్రాధాన్యాన్ని గుర్తించి, ఆరోగ్యంగా ఉండేందుకు రోజూకొంత సమయాన్ని అందుకు కేటాయించా లన్నారు.

### క్రీడలను జీవనశైలిలో భాగం చేసుకోవాలి: శాప్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ గిరీష

శాప్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ పీఎస్ గిరీష మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మేజర్ ధ్యాన్‌చంద్ పుట్టినరోజు సందర్భంగా జరుపుతున్న ఈ జాతీయ క్రీడా దినోత్సవాల్లో ఒలింపిక్ క్రీడల్లో పాల్గొని దేశానికి గుర్తింపు తెచ్చిన క్రీడాకారులు కూడా పాల్గొన్నందుకు చాలా గర్వంగా ఉందన్నారు. రాష్ట్రం క్రీడారంగంలో మరింత ఉన్నతంగా ఎదగాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి క్రీడలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని.. ప్రతిఒక్కరూ తమ జీవనశైలిలో క్రీడలను భాగం చేసుకోవాలని సూచించారు.

### క్రీడా ఆణిముత్యాలకు సత్కారం

జాతీయ క్రీడాదినోత్సవ వేడుకల్లో భాగంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి.. పీవీ సింధు, శాప్ వీసీ, మేనేజింగ్ డైరెక్టర్ పీఎస్ గిరీష, ఉన్నతాధికారులతో కలిసి క్రీడా ఆణిముత్యాలను ఘనంగా సత్కరించారు. ధీరజ్ శ్రీకృష్ణ (ఆర్టిస్టిక్ యోగా), జి.నగేష్ బాబు (బాస్కెట్ బాల్), భావన (సాఫ్ట్ టెన్నిస్), ఎం.అంకిత (వాలీబాల్), గిరిబాబు (వాటర్ స్పోర్ట్స్)లను సత్కరించారు. జాతీయ క్రీడాదినోత్సవ వేడుకల్లో భాగంగా మంత్రి క్రీడాకారులు, ఉన్నతాధికారులతో కలిసి ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం వద్ద మెగా ర్యాలీని ప్రారంభించారు.

కార్యక్రమంలో ఆర్చరీ అంతర్జాతీయ క్రీడాకారుడు బి.ధీరజ్, అథ్లెటిక్స్ అంతర్జాతీయ క్రీడాకారిణులు యర్రాజి జ్యోతి, జ్యోతికశ్రీ తదితరులతో పాటు శాప్ అధికారులు, సిబ్బంది జి.వెంకటరమణ, ఎ.మహేష్‌బాబు, కె.కోటేశ్వరరావు, పి.సురేంద్ర, కిశోర్ బాబు, ఎన్‌టీఆర్ జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ఏ అజీజ్, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, జిల్లా ఎన్ఎస్-ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆధునిక తెలుగు భాషకు ఆద్యుడు గిడుగు

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**మంగళగిరి, మహానాడు:**
ప్రముఖ తెలుగు భాషావేత్త, పండితుడు గిడుగు వెంకట రామమూర్తి జన్మదినాన్ని మాతృభాషా దినోత్సవంగా జరుపుకొంటున్నామని, ఆధునిక తెలుగు భాష, సాహిత్యాన్ని రూపొందించడంలో ఆయన పాత్ర అనిర్వచనీయమని ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) జాతీయ కార్యాలయంలో గురువారం మాతృభాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాల వేసి, మాట్లాడారు. ఏ దేశం వెళ్ళినా, ఏ రాష్ట్రానికి పోయినా, ఎంతటి స్థాయిలో ఉన్నా మాతృభాషా తెలుగును ఎప్పుడూ మరిచిపోకూడదని అన్నారు. తెలుగు వాడి కీర్తిని మరోసారి ప్రపంచానికి తెలయజేసేందుకు ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని గర్వంగా చెప్పుకొనే స్థాయికి తెలుగు వాడు ఎదిగాడని అన్నారు. తెలుగువాడి కీర్తిని ప్రపంచానికి పరిచయం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, పార్టీ నాయకులు బుచ్చి రాంప్రసాద్, చప్పిడి రాజశేఖర్, ఏవి రమణ, నరసింహ ప్రసాద్, మురళి, వెంకటప్ప, పర్చూరి కృష్ణ, వెంకటేశ్వరరావు, పారా రామకృష్ణ, మరియు టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 లక్షల బీమాకు త్వరలో శ్రీకారం

- కార్మికుల క్షేమం, సంక్షేమం ముఖ్యమనేది మా కూటమి ప్రభుత్వ విధానం
- కార్మికుల హక్కులు పరిరక్షించాలి...అర్థంలేని నిబంధనలతో పరిశ్రమలపై వేధింపులు ఉండకూడదు
- సేఫ్టీ విషయంలో రాజీపడకండి...ఫ్యాక్టరీస్ భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్
- ఈఎస్ఐ ఆసుపత్రులను బలోపేతం చేస్తాం...రాష్ట్ర వాటా నిధుల విడుదల చేస్తాం
- 2019కి ముందు ఇచ్చిన చంద్రన్న బీమాను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది
- పరిహారాన్ని కుదించి ఆంక్షలతో లబ్ధిదారులను తగ్గించింది
- కార్మిక శాఖపై సమీక్షలో సీఎం నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి,మహానాడు:**
సంపదకు మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. కార్మిక శాఖ, పరిశ్రమలు, బాయిలర్స్, మెడికల్ సర్వీసెస్ శాఖలపై సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్న సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు.

కార్మికుల సంక్షేమం విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్దిష్ట ప్రణాళితలో ముందుకెళ్లాలన్నారు. సేఫ్టీ విషయంలో పరిశ్రమలు రాజీ పడకుడదని, భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీ ఆడిట్ తప్పనిసరి చేయాలన్నారు. తనిఖీలు అనేవి భద్రత పెంచేలా, తప్పులు సరిదిద్దేలా ఉండాలన్నారు. అంతే కానీ తనిఖీల పేరుతో పరిశ్రమల యాజమాన్యాలను వేధింపులకు గురిచేయవద్దని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేసి తరవాత మళ్లీ సేఫ్టీ గురించి పట్టించుకోవడం లేదని....ఇలా కాకుండా నిర్థిష్టమైన ప్రణాళికతో భద్రత కోసం పనిచేయాలన్నారు. అధికారులు తరచూ తనిఖీలు చేయడంతో పాటు నిబంధనల అమలుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. తనిఖీలతో పాటు థర్డ్ పార్టీ ద్వారా కూడా ఆడిట్ జరపాల్సిన అవసరం ఉందన్నారు.

యాజమాన్యాల నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటు జరిగితేనే ఉపాధి లభిస్తుందని...అనుమతుల జారీ విషయంలో పారదర్శకంగా పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. పరిశ్రమలు, సిబ్బంది, వాటి భద్రతపై అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో 24,642 వేల ఫ్యాక్టరీలు రిజిస్టర్ అయ్యాయని వాటిలో 11.78 లక్షల మంది పనిచేస్తున్నారని వివరించారు.

రాష్ట్రంలో రసాయన పరిశ్రమలు పెరిగిన దృష్ట్యా భద్రతా చర్యలు పర్యవేక్షించడానికి, ప్రమాదాలు అరికట్టడానికి ముగ్గురు కెమికల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఉండాలన్నారు. రాష్ట్రంలో 3,700 బాయిలర్స్ ఉన్నాయని, ప్రతి ఏడాది వీటిని చెక్ చేస్తున్నామన్నారు. పరిశ్రమల్లో తనిఖీలకు అవసరమైన అధికారులను వెంటనే నియమిస్తామని ఈ మేరకు పోస్టులు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

### ఈఎస్ఐ ఆస్పత్రుల బలోపేతం

మన రాష్ట్రంలో ఉన్న నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రుల బలోపేతం చేయాలని సిఎం అధికారులకు సూచించారు. 2014 నుంచి 2019 మధ్య ఈఎస్ఐ వైద్య సేవలు పొందే వారి సంఖ్య 5 లక్షల నుంచి 11 లక్షలకు పెరిగితే....ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఈఎస్ఐ సేవలు తగ్గాయని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు. సీనియర్ డాక్టర్ మాత్రమే ఈఎస్ఐ ఆసుపత్రికి సూపరింటెండెంట్‌గా ఉండాలని నిబంధనలు ఉన్నా...గత ప్రభుత్వం దాన్నీ తుంగలో తొక్కిందన్నారు.

వైఎస్ఆర్ బీమాలో జరిగిన అక్రమాలను ఈ సందర్భంగా మంత్రి ...ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వీటిపై సమాచారం సేకరించి చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పేదలకు అందే సాయంలోను అక్రమాలకు పాల్పడితే ఎవరైనా ఉపేక్షించకూడదని....తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులతో మాట్లాడి ఈ విషయంలో ముందుకు వెళ్లాలని ఆదేశించారు.

### ఈఎస్ఐ పెండింగ్ బిల్లులు క్లియర్

ఇఎస్ఐ ఆసుపత్రులకు రాష్ట్ర వాటాగా ఇవ్వాల్సిన రూ.



54 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెప్పగా... వాటి విడుదలకు సిఎం ఆదేశాలు ఇచ్చారు.

ఇఎస్ఐ ఆసుపత్రుల్లో సర్వీసులు అవుట్ సోర్సింగ్‌కు ఇవ్వడం ద్వారా సేవలను మెరుగుపరిచే విషయంలో కసరత్తు చేయాలని సూచించారు. లేబర్ వెల్ఫేర్ బోర్డు, మినిమం వేజెస్ బోర్డు, బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ బోర్డులను యాక్టివ్ చేసి కార్మకుల హక్కులు, సంక్షేమం అందేలా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

### గడిచిన ఐదేళ్లలో చంద్రన్న బీమా నిర్వీర్యం -లబ్ధిదారుల్లో భారీ కోత

'కార్మికులకు అండగా నిలిచేందుకు తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో ప్రారంభించిన చంద్రన్న భీమాను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. నాటి తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో అసంఘటిత రంగంలోని కార్మికులకు అందరికీ బీమా వర్తింప చేయగా...వైసీపీ ప్రభుత్వం లబ్దిదారులను సంఖ్యను కుదించేసింది.

2014-19 మధ్య బీమా కింద 2.50 కోట్ల మంది లబ్ధిదారులు ఉండగా గత ప్రభుత్వం దాన్ని 1.22 కోట్లకు తగ్గించింది. కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా బీమా పథకం అమలు చేస్తామని మొత్తం కార్యక్రమాన్నే నిర్వీర్యం చేశారు. నాడు సహజ మరణాలకు రూ.2 లక్షలు, ప్రమాద మరణాలకు రూ. 5 లక్షలు ఇచ్చాము. కానీ వైసీపీ ప్రభుత్వం సహజ మరణాలకు కేవలం రూ.1 లక్ష ఇచ్చి చేతులు దులుపుకుంది. టీడీపీ హయాంలో సహజమరణం పొందిన 3,08,440 మందికి బీమా క్లెయిమ్ ద్వారా రూ.3393 కోట్లు చెల్లించగా...గత ప్రభుత్వం కేవలం 91 వేల మందికి రూ.1025 కోట్లు మాత్రమే చెల్లించింది.

నాడు ప్రమాదవశాత్తూ మరణించిన 30888 మందికి బీమా చెల్లింపుల ద్వారా రూ.1360 కోట్లు చెల్లించగా, గత వైసీపీ ప్రభుత్వం కేవలం 9938మందికి రూ.496 కోట్లు నామమాత్రంగా చెల్లించింది.

తెలుగుదేశం ప్రభుత్వంలో మూడేళ్లలో చంద్రన్న భీమా ద్వారా రూ.4,753 కోట్లు బాధిత కుటుంబాలకు అందించంది. వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.1521 కోట్లు మాత్రమే ఇచ్చింది. చంద్రన్న భీమా కింద రూ.10 లక్షలు ఇస్తామనే ఎన్నికల హామీకి కట్టుబడి ఉన్నాం..

త్వరలోనే దీన్ని అమల్లోకి తీసుకొస్తాం. కార్మికులకు బీమా అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే ఇందుకోసం అవసరమైన విధి విధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించాము. కేవలం కార్మికులే కాకుండా ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, ఇతర వర్గాల వారికి బీమా అందించేలా పథకాన్ని డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించాము.

డ్వాక్రా సంఘాల ద్వారా ప్రమాద బీమా కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 30, ఆగస్టు 2024

# రౌడీషీటర్ బర్త్‌డే వేడుకల్లో టీడీపీ ఎమ్మెల్యే!

శ్రీకాకుళం, మహానాడు:



సిక్కోలులో ఘనంగా జరిగిన రౌడీ షీటర్ గబ్బర్ పుట్టిన రోజు వేడుకలకు ముఖ్య అతిథిగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ హాజరయ్యారు. అంతేకాకుండా స్వయంగా కేక్ తినిపించారు కూడా... ఆ వేడుకలులలో.... కింగ్‌ఫూ శేఖర్, పావలా శ్రీనుతో పాటు నగరంలోని రౌడీలు అందరూ పాల్గొన్నట్టు తెలుస్తోంది. కాగా, గతంలో ఈ రౌడీ షీటర్‌లు మాజీ మంత్రి ధర్మన పేరు చెప్పి చేసిన అరాచకాలకు లెక్కేలేదు... గతంలో వీరి అకృత్యాలు భరించలేక... ప్రజలు, అప్పటి ప్రతిపక్షాలతో కలిసి నగర బంద్‌ను కూడా నిర్వహించారు.

అప్పటి ప్రతిపక్ష పార్టీ... ఇప్పటి అధికార పక్ష ఎమ్మెల్యే ఇలా రౌడీషీటర్ల పుట్టినరోజు వేడుకల్లో సందడి చేస్తే సభ్య సమాజానికి ఏం మెసేజ్ ఇస్తున్నట్టు? అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



## నందమూరి హరికృష్ణ సేవలు
# చిరస్మరణీయం

- వర్ధంతి సభలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

మంగళగిరి, మహానాడు:

తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పోలిట్‌బ్యూరో సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా ప్రజలకు, పార్టీకి హరికృష్ణ అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం దివంగత హరికృష్ణ ఆరో వర్ధంతి జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలుగు వాడి కీర్తిని చాటి చెప్పడంలో చైతన్యరథ సారథియై నిలిచారన్నారు. సినీ నటుడిగా, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా హరికృష్ణ నిలిచిపోయారని, భౌతికంగా ఆయన మనతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలు మదిలో చెరగని ముద్ర వేశాయన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావు, పార్టీ నాయకులు బుచ్చి రాంప్రసాద్, చప్పిడి రాజశేఖర్, ఏవి రమణ, నరసింహ ప్రసాద్, మురళి, వెంకటప్ప, పర్చూరి కృష్ణ, వెంకటేశ్వరరావు, పారా రామకృష్ణ, టీడీపీ మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో అంగన్వాడీ కేంద్రాల
# అభివృద్ధికి సహకారం

- మంత్రి సంధ్యారాణికి హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి అన్నపూర్ణ దేవి

న్యూఢిల్లీ,మహానాడు:

ఆంధ్రరాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని కేంద్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి ఏపీ రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి హామీ







ఇచ్చారు. ఈ మేరకు సంధ్యారాణి గురువారం అన్నపూర్ణ దేవిని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్యకుమారితో కలిసి ఢిల్లీలో వారి ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సాక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 పథకం కింది అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి సహకారాలు అందించాల్సి సంధ్యారాణి కేంద్ర మంత్రిని కోరారు. భారత ప్రభుత్వం ద్వారా 50 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ఆమె తెలిపారు. ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పీఎం - జన్ మన్) కింద అంగన్వాడీలకు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం 20 కోట్లు భారత ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.

డబుల్ పోర్టల్‌లో ఫేషియల్ రికగ్నిషన్ ప్రోగ్రామ్‌ను ఒక పోర్టల్ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ చేస్తే ఉద్యోగులకు పనిభారం తగ్గుతుందని సూచిస్తే దానికీ కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి సానుకూలంగా స్పందించారు. బాలామృతం కోసం ఈ సంవత్సరం నుండి ఆంధ్రలో ఏపీ ఫుడ్ పరిశ్రమ పెట్టి మనమే తయారుచేసుకుంటే బాగుంటుందని, దానికి 80 కోట్లు అంచనా ఉందని కోరగా, దానికీ కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. కేంద్ర మంత్రికి అరకు కాఫీని ఇవ్వగా ముచ్చట పడి తీసుకున్నారని సంధ్యారాణి మీడియాకు తెలిపారు. ఎంతో అభిమానంతో మాట్లాడి, నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రి అన్నపూర్ణ దేవికి ఈ సందర్భంగా సంధ్యారాణి ధన్యవాదాలు తెలిపారు.

**మడకశిర ఆర్.టి.సి డిపోకు 30 నూతన బస్సులను కేటాయించాలని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్ రెడ్డిని ఎం.ఎల్.ఎ. ఎం.ఎస్.రాజు విన్నవించారు. ఈ మేరకు ఆయనను గురువారం సచివాలయంలో కలిసి వెనుకబడిన ప్రాంతమైన మడకశిరలో 2009లో ఆర్.టి.సి. డిపో ఏర్పాటు చేసినప్పటికీ నేటికీ ఈ ప్రాంత అవసరాలకు తగ్గట్టుగా బస్సు సర్వీసులు లేవన్నారు.**



# 31నే పింఛన్లు తీసుకోండి

- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

మంగళగిరి, మహానాడు:

పింఛన్‌దారులు ఈ నెల 31వ తేదీనే పింఛన్లు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. సెప్టెంబర్ 1వ తేది ఆదివారం రావడంతో వృద్ధాప్య, వితంతువు, ఇతర పెన్షన్లను ఈ నెల 31వ తేదిననే ఇస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో




మాట్లాడారు. 1వతేదీ ఆదివారం పడింది.. పెన్షన్ దారులకు ఇబ్బంది కలగకుండా చూడటమే ప్రభుత్వ విధి. గవర్నమెంటు ఉద్యోగులకు ఆదివారం శెలవు కావున పెన్షన్ పంపిణీ వాయిదా వేయకుండా ఒక రోజు ముందుగానే శనివారం 31నే ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు చేపట్టారు. ఎవరైనా 31వ తేదిన పెన్షన్ తీసుకోని వారు ఉంటే వారికి 2వ తేదిన పెన్షన్ పంపిణీ ఉంటుంది. ఈ విషయం పెన్షన్ దారులందరూ గమనించాలి. పెన్షన్ దారులు 31వ తేదిననే పెన్షన్ తీసుకొనే ప్రయత్నం చేయాలి. లేనిపక్షంలో 2వ తేదిన పెన్షన్ తీసుకునే అవకాశం ఉంది. 31న, 2వ తేదిన పెన్షన్ తీసుకునే పరిస్థితులున్నాయి. పింఛన్ దారులు ఈ రెండు రోజుల్లో ఏదో ఒక రోజు పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించుకోవాలి. సాధ్యమైనంతవరకు 31 వ తేదీనే పెన్షన్ తీసుకోవడానికి ప్రయత్నించాలి. భవిష్యత్తులో కూడా ఎప్పుడైనా 1వ తేదీన ఆదివారం వస్తే 31వ తేదీననే పింఛన్ ఇచ్చే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది. కావున ప్రస్తుతం31 లేదా 2వ తేదిన ఎప్పుడైనా పెన్షన్ తీసుకోవచ్చుని తెలిపారు.

# మేం గేట్లు ఎత్తేస్తే వైసీపీ ఖాళీ

- ఆ పార్టీలో జగన్ ఒక్కరే మిగులుతారు
- టీడీపీ ఎమ్మెల్యే గంటా

విశాఖ,మహానాడు:

తాము గేట్లు ఎత్తేస్తే వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. గతంలో వైసీపీ మునుగుతున్న నావ అని అన్నానని, అది ఇప్పుడు మునిగిపోయిన నావ అని ఎద్దేవా చేశారు.

వైసీపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మా పార్టీలోకి రావడానికి వరదలాగా సిద్ధంగా ఉన్నారన్నారు. ఇలా పార్టీలోకి వచ్చిన వారు, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు



చెప్పారని గంటా అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి వచ్చిన వారిని స్వాగతిస్తామని పేర్కొన్నారు.

మోపిదేవి వెంకట రమణ, బీదా మస్తాన్, పోతుల సునీత.. తమ పదవులకు రాజీనామా చేశారని, మిగిలిన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కూడా వైసీపీని వీడతారని గంటా జోస్యం చెప్పారు. ఆ పార్టీలో జగన్ ఒక్కరే మిగులుతారన్నారు. వైసీపీ ఈ దుస్థితికి కారణం ముమ్మాటికి ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డేనని గంటా స్పష్టం చేశారు.

ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి తన వ్యక్తిత్వాన్ని, తీరును మార్చుకోవాలని గంటా హితవు పలికారు. అలా చేస్తే కనీసం వచ్చే ఎన్నికలు నాటికైనా వైసీపీకి ప్రతిపక్ష హోదా వస్తుం దన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన సాధియాకి
# మంత్రి లోకేష్ అభినందనలు

అమరావతి, మహానాడు:



మాల్టా దేశంలో జరిగిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలు 57 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన షేక్ సాధియాకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. తమ నమ్మకాన్ని నిలబెట్టి నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మంగళగిరి ఖ్యాతిని ప్రపంచా నికి చాటి చెప్పిన సాధియా భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. మంగళగిరికి చెందిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి సాధియా అల్మాస్ వరల్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొనేం దుకు ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రూ.3 లక్షలు సాయన్ని ఇటీవల టీడీపీ నాయకుల ద్వారా మంత్రి నారా లోకేష్ అందజేసిన విషయం విదితమే.

## నా రాజకీయ చరిత్రలో
# అవినీతి మచ్చ లేదు

- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మహానాడు:

పుట్టినరోజు వేడుకలు జరుపుకొనే సంస్కృతి మా కుటుంబానికి లేదు.. ట్రాఫిక్ సమస్యలపై మాట్లాడడానికి వచ్చిన పోలీసులు వారు తిరిగి వెళ్ళే క్రమంలో మండల పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకల్లో



అట్లా కనబడి వెళ్ళారు.. అంతేతప్ప తమ వేడుకల్లో బందోబస్తు రాలేదు అని పల్నాడు జిల్లా, చిలకలూరిపేట టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. ఎవరో ఇద్దరి మధ్య సమస్య వస్తే ఎమ్మెల్యే పై రుద్దటం... ఎన్నారై టిడిపి... ఎన్నారైని... అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయటం... డబ్బులు రావాల్సి ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి... నాకు ఏమిటి సంబంధం? అని ఎమ్మెల్యే అన్నారు.


పరువు ప్రతిష్ఠకు భంగం కలిగింది కాబట్టే మీ ద్వారా వివరణ ఇస్తున్నానన్నారు. నా రాజకీయ చరిత్రలో ఎక్కడా అవినీతి మచ్చ లేదు... చంద్రబాబు ఆశయాలను చూసుకుంటూ ప్రజలనే అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్నాను.. కష్టపడి పార్టీకి పనిచేసే వ్యక్తిని నేను.. తప్పు చేస్తే తప్పుని ఒప్పుకునే మనిషిని నేను... చిలకలూరిపేట చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామని చరిత్ర చెబుతుందన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి....

## వైసీపీ పాలనలో ప్రొటోకాల్‌కు
# అప్పులు చేశాం

- 'వారధి'లో సర్పంచ్ ఆవేదన

విజయవాడ, మహానాడు:

కేంద్ర మంత్రి సభకు ప్రొటోకాల్ ఖర్చులు ఆనాటి వైసీపీ ప్రభుత్వం చెల్లించలేదని భారతీయ జనతాపార్టీ(బీజేపీ) వారధి కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి రాయనపాడు గ్రామ సర్పంచ్ కాటమనేని కల్యాణి ఫిర్యాదు చేశారు.



గొల్లపూడి మండలం, రాయనపాడు గ్రామంలో గత సంవత్సరం డిసెంబర్ తొమ్మిదో తేదీన కేంద్ర మంత్రి నిర్మలా సీతా రామన్ వికసిత్ భారత్ సభలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అప్పటి కలెక్టర్ ఢిల్లీ రావు మౌఖిక ఆదేశాలు మేరకు రూ.4.23 వేలు అప్పు చేసి ఖర్చు చేశాం. వైసీపీ ప్రభుత్వం ఒక్క నయాపైసా కూడా చెల్లించలేదని ఫిర్యాదు చేయగా వెంటనే పురందేశ్వరి ప్రస్తుత కలెక్టర్ తో ఫోన్ చేసి స్పెషల్ కేసు గా పరిగణించాలని కోరారు. దీనికి కలెక్టర్ అంగీకారం తెలిపారు. ఈ విధంగా వారధి లో వచ్చి న ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ, పార్టీ అధికార ప్రతినిధి యామినీ శర్మ, వారధి కోఆర్డినేటర్ కిలారు దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 30, ఆగస్టు 2024

## రెడ్డొచ్చే మొదలాయే...


# శ్రీశైలంకు పోటీగా అజేయకల్లాం గుడి!

(రాజా రమేష్)

అజేయకల్లాం అలియాస్ కల్లం అజేయరెడ్డి జగన్ రెడ్డి సర్కారులో ప్రధాన సలహాదారు. ఆయనకు జగన్ ఓ బహుమతి ఇచ్చారు. అదేమిటంటే.. శ్రీశైలం టెంపుల్‌కు పోటీగా సొంతంగా గుడి కట్టుకోమని ఆఫర్ ఇచ్చేశారు. అందు కోసం శ్రీశైలం ఆలయానికి సమీపంలో ఉన్న చెరువునే రాసిచ్చేశారు. ఇప్పుడీ వ్యవహారం హైకోర్టుకు చేరడంతో అసలు విషయం వెలుగు చూసింది.

మాజీ సీఎస్, జగన్ ప్రధాన సలహాదారు అజేయకల్లం ఫౌండర్ ట్రస్టీగా సేనాని సుబ్రహ్మణ్యస్వామి అనే ట్రస్టును ఏర్పాటు చేశారు. ఈ ట్రస్టు తరపున ఓ ఆలయాన్ని శ్రీశైలంలో నిర్మించాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా శ్రీశైలం ఆలయానికి సమీపంలో ఉండే తొమ్మిది ఎకరాల ఏనుగుల చెరువును రాసిచ్చేశారు. అది కూడా ట్రస్టుకు కాదు.. వీబీ టెక్నోక్రాఫ్ట్ ప్రైవేటు లిమిటెడ కంపెనీకి కేటాయించారు. ఎందుకంటే ఆలయ నిర్మాణానికి ట్రస్టు ఈ సంస్థతోనే ఒప్పందం చేసుకుంది.

ఆలయానికి చెరువును ఇచ్చినా మరో ఇరవై ఎకరాలు వినియోగించుకుంటారు. ఈ ఆలయానికి శ్రీశైలం ఆలయానికి సంబంధం లేదు. ప్రైవేటుగా నిర్వహిస్తారు. ఈ అరాచకం ఏమిటని కొంత మంది హైకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్లపై




విచారణలో హైకోర్టు ఇదేం తీరని ఆశ్చర్యపోయింది. శ్రీశైలం ఆలయానికి పోటీగా ప్రైవేటు ఆలయాన్ని ప్రోత్సహిస్తున్నట్టుగా ఉందని ఇదేం పద్దతని ప్రశ్నించింది. ఇప్పుడు అజేయకల్లాం నిర్వాకం హైలెట్ అవుతోంది. దోచుకున్న వాడికి దోచుకున్నంత అన్నట్లుగా సాగిన పాలనలో అజేయకల్లం తన వాటా తాను ఇలా గుడి రూపంలో పొందే ప్రయత్నం చేశారు. ఇటీవల గడ్డం పెంచుకుని తిరుగుతున్న ఆయన తీరుకు కారణం ఇప్పుడు బయటకు వచ్చింది.



# పదునెక్కుతున్న 'హైడ్రా'!

- ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు పూర్తి పవర్స్
- త్వరలో అదనపు అధికారులు, సిబ్బంది
- ఉన్నత స్థాయి సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

హైదరాబాద్, మహానాడు:

చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై గత కొన్ని రోజులుగా రాష్ట్ర హై-కోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకుంటూ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గురువారం ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా, ఓ.ఆర్.ఆర్ పరిధిలోని అన్ని చెరువులు, పార్కులు, నాలాలతో పాటు అన్ని ప్రభుత్వ స్థలాల పరిరక్షణ బాధ్యతలను పూర్తి స్థాయిలో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)కుఅప్పగించేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్టు తెలిపారు.

చెరువుల ఆక్రమణల తొలగింపు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై రాష్ట్ర హై-కోర్టు జారీ చేసిన ఆదేశాలను పరిగణంలోకి తీసుకుంటూ, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకై హైడ్రాకు మరిన్ని అధికారాలను, సిబ్బందిని అప్పగిం చేందుకు చేపట్టాల్సిన చర్యలపై సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఇంటలీజెన్స్ డీజీ శివధర్ రెడ్డి, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీ మహేష్ భగవత్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎండీఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్, అడిషనల్ అద్వకెట్ జనరల్ రజనీకాంత్ రెడ్డి, ఎసిబి డైరెక్టర్ తరణ్ జోషి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజి గిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల తొలగింపుపై ప్రస్తుతం నీటిపారుదల శాఖ, జీహెచ్ఎంసీ, పురపాలక శాఖ, పంచాయితీ రాజ్, వాల్టా తదితర విభాగాలు వేర్వేరుగా నోటీసులు జారీ చేస్తున్నారని, దీనివల్ల ఒకరకమైన కన్ఫ్యూజన్ ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. దీనిని నివారించటానికి, ఓ.ఆర్.ఆర్.పరిధిలో అన్ని విధాలా ఆక్రమణల తొలగింపు నోటీసులను హైడ్రా ద్వారానే చేపట్టేందుకు విధి విధానాలు ఖరారు చేయాలని మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించారు. జీ.హెచ్,ఎంసీ, ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ ఆక్ట్, ల్యాండ్ గ్రాబింగ్ ఆక్ట్, వాల్టా చట్టం, నీటిపారుదల శాఖ చట్టాల ద్వారా జారి చేసే అన్ని రకాల నోటీసులు, తొలగింపులన్నీ పూర్తిగా ఒకే విభాగం హైడ్రా పరిధిలోకి తేనున్నట్టు వివరించారు.

హైడ్రాకు కావాల్సిన అదనపు అధికారులు, సిబ్బందిని త్వరలోనే కేటాయించనున్నట్టు తెలిపారు. ఎఫ్.టి.ఎల్, నాలా ఎంక్రోచ్మెంట్, , ప్రభుత్వ ఖాళీ స్థలాలు, పార్కుల పరిరక్షణలను హైడ్రా పరిధిలోకి తేనున్నామని చెప్పారు. గండిపేట, హిమాయత్ సాగర్ చెరువుల పరిరక్షణ కూడా జల మండలి నుండి హైడ్రా పరిధిలోకి తేనున్నామని వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో మొత్తం 72 బృందాలు ఏర్పాటయ్యాయని, వీటిని మరింత బలోపేతం చేయాడానికి కావాల్సిన పోలీస్, సర్వే, నీటిపారుదల శాఖల నుండి అధికారులు, సిబ్బందిని త్వరిత గతిన కేటాయించనున్నట్టు సి.ఎస్. తెలిపారు.

ఈ సమావేశంలో హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి కలెక్టర్ శశాంక, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్ పోత్రు, సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతిలు పాల్గొన్నారు.









# ఆ రూ.200 కోట్లు ఎవరు తిన్నారు?

- మాజీ సీఎం జగన్, మాజీ మంత్రులు ఆర్కే రోజా, తానేటి వనిత, మాజీ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిలపై టీడీపీ గ్రీవెన్స్ కు బాధితుడు ఫిర్యాదు
- తాను ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తీసుకు వచ్చారని ఆవేదన
- జీవో లేకుండానే... టూరిస్ట్ పోలీస్ అవుట్ పోస్టులు పెట్టించి డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని షణ్ముఖ పవన్ గగ్గోలు
- వైసీపీ నేతల భూ కబ్జాలపై పోటెత్తిన అర్జీదారులు
- వినతులు స్వీకరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, నేతలు బొల్లినేని రామారావు, నరసింహ ప్రసాద్

మంగళగిరి, మహానాడు:

జగన్ రెడ్డి భారీ మోసాలు తవ్విన కొద్దీ బయటపడుతున్నాయి. తాజా మరొకటి బయటకు వచ్చింది. వైసీపీ నేతల మోసానికి ఆత్మహత్య చేసుకోబోయి న్యాయం కోసం తిరుగుతున్న విశాఖ వాసి ప్రిజమ్స్ సిరియస్ అడ్వటేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన షణ్ముఖ పవన్.. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) గ్రీవెన్స్ కు ఫిర్యాదు చేశారు.

మంగళగిరి టీడీపీ కార్యాలయంలో గురువారం గ్రీవెన్స్ జరిగింది. నేతలు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, బొల్లినేని రామారావు, నరసింహ ప్రసాద్ లకు పవన్ ఫిర్యాదు చేస్తూ.. నాడు పోలీసుల ఒత్తిడితో ఎలాంటి ఒప్పందం లేకుండానే తాను టూరిజం పోలీస్ సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటు చేశానని.. దానికి దాదాపు రాష్ట్రంలో అన్నిచోట్లకు తీసుకున్న మెటీరియల్ తో కలిపి కోటి 80 లక్షల వరకు ఖర్చు



అయ్యిందని.. వాటిని 2023 ఫిబ్రవరి 14న ఆన్ లైన్లో బటన్ నొక్కిప్రస్తుత మాజీ ముఖ్యమంత్రి జగన్, అప్పటి హెూంమంత్రి తానేటి వనిత, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డిలు ప్రారంభించారని తెలిపారు. ఈ పోస్టుల నిర్వహణకు రూ. 200 కోట్లు రిలీజ్ చేశారని.. ఆ డబ్బులు ఎవరు తిన్నారో ఏమో తెలియదని.. తాను ఏర్పాటు చేసిన పోస్టులకు మాత్రం డబ్బులు ఇవ్వ లేదని డబ్బుల కోసం వెళ్లి అడగ్గా అసలు ఆ పోలీసు సెక్యూరిటీ పోస్టుల ఏర్పాటుకు వైసీపీ ప్రభుత్వం ఎటువంటి జీవో విడుదల చేయలేదని తేలిందని.. అవుట్ పోస్ట్‌ల వద్ద డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసుకుని ప్రకటనలపై వచ్చే ఆదాయం తీసుకోవాలని చెప్పి దాన్ని అడ్డుకున్నారని తాను పూర్తిగా మోసపోయానని తనకు న్యాయం చేయాలని షణ్ముఖ పవన్ నేతల ముందు కన్నీటి పర్యంతం అయ్యారు. అతని నుండి అర్జీని స్వీకరించిన నేతలు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

### మరికొన్ని...

- మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ బాడీగార్డుగా పనిచేస్తున్న నేలపూడి సురేష్ తన పొలాన్ని లాక్కున్నారని ఏలూరు జిల్లా కలిదిండి మండలం సంతోషపురం పంచాయతీ నరసింహపురం గ్రామానికి చెందిన అంకాలభోగేశ్వర రావు గ్రీవెన్స్‌లో నేతలకు ఫిర్యాదు చేశారు. 2022లో సురేష్ తాను జగన్ సెక్యూరిటీనని చెప్పి తనపై దౌర్జన్యం చేసి పోలీస్ స్టేషన్‌లో పెట్టిస్తానని బెదిరించి ఖాళీ స్టాంప్ కాగి తాలపై సంతకాలు చేయించువెళ్ళారని వాపోయాడు. దయచేసి తమ భూమి తమకు ఇప్పించాలని వేడుకున్నారు.
- అన్నమయ్య జిల్లా పీటీఎం మండలం మజరా బొంతల వారిపల్లికి చెందిన బొంత నరసింహారెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. రీ సర్వే పేరుతో తమ పేర్లమీద ఉన్న భూములను మండల తహశీల్దార్ అక్రమంగా మరొకరి పేరుమీదకు మార్చారని దీనిపై స్పందనలో కూడా అర్జీలు ఇచ్చామని భూ



యజమానుల పేర్లు తొలగించి అక్రమంగా మరొకరి పేర్లపైకి భూములు మారుస్తున్న తహశీల్దార్ ను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి తమ భూమి తమకు ఇప్పించాలని ఆయనగ్రీవెన్స్‌లో నేతల ముందు వేడుకున్నారు.
- నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నర్తవాడ పంచాయతీ వడ్డిపాళెం గ్రామానికి చెందిన విరిగినేని మహేశ్వర రావు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తూ.. తమ గ్రామంలో వైసీపీ నాయకుడు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి జామాయిల్ సాగుచేస్తున్నారుని.. అతడు వెంగమాంబ దేవస్థానం ట్రస్టీగా ఉండి చేసిన అవినీతి వలన తొలగింపునకు గురయ్యారని... అతని చెర నుండి ప్రభుత్వ భూమిని విడిపించాలని మహేశ్వరరావుతోపాటు ఆ ఊరి గ్రామస్తులు పలువురు నేతలను కోరారు.
- నెల్లూరు జిల్లా నెల్లూరు టౌన్ కు చెందిన ఇరగల శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. అప్పులు తెచ్చి ఇచ్చిన సరుకులకు సంబంధించి తమకు రావాల్సిన డబ్బులను అడుగుతుంటే సజ్జల రామకృష్ణారెడ్డి తన ఫ్రెండ్, బంధువు అని చెబుతూ తమపై అక్రమ కేసులు పెట్టించి తమను చంపాలని కొల్లు నరసింహారెడ్డి చూస్తున్నారుని తమకు రావాల్సిన డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని శ్రీనివాసరెడ్డి నేతల ముందు వాపోయాడు.
- శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం టి.సదుగాం గ్రామానికి చెందిన చలపతి.. నేతలను వేడుకుంటూ.. తన భూమి 2.14 సెంట్లను గ్రామానికి చెందిన గౌడ చెరువు రమణారెడ్డి ఆక్రమించారుని.. తన కుటుంబానికి ఆ భూమే ఆధారమని.. తమ భూమి కబ్జా నుండి విడిపించి న్యాయం చేయాలని వేడుకున్నాడు.
- పల్నాడు జిల్లా మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన ఉప్పుతోళ్ల ఆంజనేయులు విజ్ఞప్తి చేస్తూ.. సర్వే నెంబర్. 6.43లో ఉన్న 7ఎకరాల49 సెంట్ల దేవాదాయ శాఖ భూమిని తనకు లీజుకు ఇవ్వాలని 2019 లో అర్జీ పెట్టుకోని.. మాచర్ల ఈఓ కృష్ణమూర్తికి రూ.40,000 చెల్లించాక.. అనంతరం వైసీపీ అధికారంలోకి రావడంతో ఆపార్టీకి చెందిన వైసీపీ నేత తురక కిషోర్ టీడీపీ వాళ్లకు ఎటువంటి పొలం ఇచ్చేది లేదని బెదిరించి బూతులు తిట్టారని.. ఈవిషయాన్ని పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదని.. తనకు తిరిగి ఆ పొలం లిజుకు ఇప్పించి న్యాయం చేయాలని వేడుకున్నారు.
- అన్నమయ్య జిల్లా పీటీఎం మండలం శోత్రియం జగడం వారిపల్లి గ్రామంలో తమకు చెందిన భూమిని తహశీల్దార్,



మండల సర్వేయర్ మరొకరి పేరుపైకి మార్చారని బొంతలవారిపల్లికి చెందిన గూడె పాపిరెడ్డి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.
- పెద్ద తిప్ప సముద్ర మండలానికి చెందిన గుడె శివ రామరెడ్డి, గుడె మంజునాథ్ రెడ్డిలు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేస్తూ.. రాజకీయ నాయకుల ప్రోద్భలంతో లంచం తీసుకొని డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్, ఇన్చార్జ్ తహశీల్దార్లు అక్రమార్కులతో కుమ్మక్కై తమ భూమిని కొట్టేశారని... ఈ విషయంపై రికార్డులను పరిశీలించి కబ్జాదారులకు సహకరించిన అధికారులను శిక్షించి తమకు న్యాయం చేయాలని వారు గ్రీవెన్స్‌లో వేడుకున్నారు.
- అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం లేవాకువారు పల్లెలో ఉన్న తమ పొలంలో వైసీపీ నేతలు మట్టిని తవ్వేశారని.. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తమకు న్యాయం చేయాలని నాగినేని వెంకటసుబ్బయ్య నాయుడు గ్రీవెన్స్‌లో వేడుకున్నారు.
- నెల్లూరు జిల్లా కొండాపురం మండలం మర్రికుంట గ్రామానికిచెందిన మాల్యాద్రి అర్జిని ఇస్తూ.. నెల్లూరు శివారు ఏఎస్ పేట మండలం శిరమన గ్రామంలో 2 ఎకరాల 37 సెంట్లు దాడి శెట్టి వెంకటేశ్వర్లు తాను కలిసి కొని జాయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని. కాగా ప్రస్తుతం తన భాగాన్ని కూడా దాడిశెట్టి వెంకటేశ్వర్లు తన కొడుకుల పేర్లపై ఆన్ లైన్ లో ఎక్కించాడని తనకు న్యాయం చేయాలని మాల్యాద్రి గ్రీవెన్స్ లో వేడుకున్నారు.
- పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం కనుమల చెరువు గ్రామానికి చెందిన కేతావతు కుమారి బాయి విన్నవించుకొంటూ.. ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన ఇంటర్వ్యూలో తన విద్యార్హత కుల రిజర్వేషన్ ప్రాతిపదికన తనకు అంగన్ వాడీ టీచర్ పోస్ట్ ఇచ్చారని. విధులు నిర్వహించేందుకు అంగన్వాడీ కేంద్రానికి వెళ్ళగా వైసీపీ పార్టీకి చెందిన నాయకుడు తమ్మినేని ఆదిరెడ్డి తనను జుట్టుపట్టుకుని కొట్టి అంగన్ వాడీ కార్యాలయం 20 రోజులు మూయించి తన భార్యకు అంగన్ వాడీ పోస్ట్ ను వచ్చేలా చేశాడని.. అతనిపై చర్యలు తీసుకోని అంగన్ వాడీ పోస్ట్‌ను ఇప్పించాలని కుమారి బాయి గ్రీవెన్స్‌లో వేడుకొంది.
- ప్రభుత్వ పాఠశాలలో హెడ్ మాస్టర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ప్రభుత్వ భూములను అక్రమంగా తన భార్య పేరుమీద ఎక్కించుకోవడమే కాకుండా తాను సాగుచేసుకుంటున్న భూమిని కబ్జా చేయాలని చూస్తున్నారని.. అంతేకాకుండా చంపుతానని బెదిరిస్తున్నారని.. వెలగచెర్ల గ్రామానికి చెందిన అనుగోలు దామోదర్ పై చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలానికి చెందిన కొప్పుల వెంకటరమణ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు.
- దళితుల అభివృద్ధికి 1987 లో ప్రభుత్వం ఇచ్చిన భూములు నేటికి తమ పేర్లపై ఆలన్ లైన్ కాలేదని దాంతో ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలు అందడంలేదని.. కావున పట్టాదారుల భూముల వివరాలు ఆన్‌లైన్‌లో ఎక్కించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మంజూరు చేయాలని రాజంపేట మండలం ఆకేపాడు గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేశారు.
- గత ప్రభుత్వంలో తమకు అన్యాయంగా పింఛన్‌లు తొలగించారంటూ నేడు లబ్ధిదారులు గ్రీవెన్స్‌కు పోటెత్తారు. వారిలో వృద్ధులు, వికాలాంగులు అధికంగా ఉన్నారు. తమకు పింఛన్‌లు ఇచ్చి ఆదుకోవాలని వేడుకొన్నారు.

09

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 30, ఆగస్టు 2024

## వైద్యురాలు, నటి కాదంబరి జిత్వానికి సత్వరమే న్యాయం చేయాలి

- 'దర్శి' టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:

గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి, ఒక ముఖ్యమంత్రి సలహాదారుగా పదవి వెలగబెట్టిన వ్యక్తి తో పాటు ఐపీఎస్ లు ఇలా...అందరూ కలిసి, వైద్యురాలు, నటి కాదంబరి జిత్వాని పై చేసిన సాముహిక దాడిని పూర్తిగా ఖండిస్తున్నానని, సత్వరమే ఆమెకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఈ మేరకు ఆమె గురువారం మీడియాతో మాట్లాడారు. ఈ వ్యవహారం వెనకాల ఎవరు ఉన్నారు అనేది నిజ నిర్ధారణ చేసి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నా... ఇలాంటి వారిని కఠినంగా శిక్షించి బాధిత మహిళకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి... తోటి డాక్టర్ గా నాకు ఈ సంఘటన చాలా బాధ కలిగించింది.

గత వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలు ఇప్పుడిప్పుడే ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. అన్నిటిపై సమగ్ర విచారణ జరిపి దోషులకు తగిన శిక్ష విధించాలని లక్ష్మి కోరారు.





## తెలుగు భాష తియ్యదనం మరువకూడదు

- బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి

విజయవాడ, మహానాడు:

తెలుగు భాష తియ్యదనం మరువకూడదని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం తెలుగు భాషా దినోత్సవం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సభకు బీజేపీ టీచర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సినీ గేయ రచయిత జొన్న విత్తుల రామలింగేశ్వర రావు, వామరాజుసత్య మూర్తి, పార్టీ మీడియా ఇంఛార్జి పాతూరి నాగభూషణం, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె దేవానంద్, కిలారు దిలీప్, భవిరి రవీ, లేఖ్యాభరణి తదితరులు వేదికను అలంకరించారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్ళు ఇంగ్లీషును పెంచి పోషించాలని చూసారు... మా నాన్నగారు మూలారెడ్డి పేరుతో ప్రతి సంవత్సరం నాటికలు నిర్వహిస్తాం.. తెలుగు భాష అవసరం అందరం చెపుతున్నాం.... ఆచరణ లో ఎలా ఉందో అందరికీ తెలుసు.. ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు మాతృభాషలోనే చేయాలని ప్రభుత్వాలు భావిస్తున్నాయి... అంతరించి పోతున్న 7వ భాషగా తెలుగు ఉంది... పాశ్చాత్య భాష, సంస్కృతి మనం ఆదరిస్తే.. ప్రభుత్వాలు ఏం చేయలేవు.. విదేశాలలో మన సంస్కృతిని పెంచాలని చూస్తుంటే... మనం మన సంస్కృతిని వదిలేస్తున్నాం.. తెలుగు మాట్లాడటం చిన్నతనంగా భావించడం కాదు.. తెలుగు భాషా తియ్యదనం మనం మరువ కూడదు..తెలుగు సాహిత్యం విలువ లతో కూడి ఉంటుందన్నారు.

## తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన స్పీకర్

అమరావతి, మహానాడు:

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో నివసిస్తున్న తెలుగువారికి గురువారం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుభాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, విశ్వ వ్యాప్తంలో తన ప్రత్యేకతను చాటుకుంటూ ఉన్నది. భాష ఒక జీవితమైపోవడం, భావ వ్యక్తీకరణకు, జ్ఞానానికి, సృజనాత్మకతకు మార్గదర్శిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశంలో ఒక్క పదం కూడా ఇంగ్లీష్ వాడకుండా అచ్చమైన తెలుగులో ప్రసంగించాలని కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టినట్టు గుర్తు చేశారు. భాషా పరిరక్షణ మనందరి



బాధ్యతగా ఉండి, ప్రతి ఒక్కరూ తమ భాషను గౌరవించి, భవిష్యత్ తరాలకు అందించేలా కృషి చేయాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పిలుపునిచ్చారు. భాషా దినోత్సవం రోజు, తెలుగు భాషా సాహిత్యాన్ని, సంస్కృతిని కాపాడుకోవడం, విస్తృతంగా ప్రచారం చేయడం అందరి బాధ్యత అని ఆయన అన్నారు. తన సందేశంలో, ఈ ప్రత్యేక సందర్భంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి శుభాకాంక్షలు తెలుపుతూ, మన తెలుగు భాషను మరింత శక్తివంతం చేయడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఆయన కోరారు.


### శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారా లోకేష్

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు వాడుక భాషలో రచనలు ఉండాలని జీవితాంతం ఉద్యమించిన వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి గారి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా నిర్వహించుకోవడం, ఆ మహనీయుని కృషిని స్మరించుకునే అవకాశం తెలుగువారిగా మనకు దక్కింది.

అమ్మ జన్మనిస్తే, మాతృభాష తెలుగు మన జీవితాలకు వెలుగునిస్తోంది. ఇంగ్లీషు మీడియం, విదేశాల్లో చదువు వల్ల నేను మొదట్లో తెలుగులో మాట్లాడేటప్పుడు పదాలు అటు ఇటు అయితే.. ఎంతో బాధపడేవాడిని. అచ్చమైన తెలుగులో నిత్యం జనంతో మాట్లాడుతూ ఉంటే మాతృభాష మాధుర్యం ఎంత గొప్పదో తెలుస్తోంది. మా అబ్బాయి దేవాన్ష్‌కి ప్రత్యేకంగా తెలుగు మాట్లాడటమే కాదు.. చదవటం, రాయటం కూడా నేర్పిస్తున్నాను. తెలుగువారిగా గర్వపడదాం.. తెలుగు భాష పరిరక్షణకు కృషి చేద్దాం. తెలుగు భాషని సుసంపన్నం చేస్తున్న తెలుగు ప్రజలందరికీ తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

## డ్రామాలకు దేశ ప్రజలు లొంగరు...

- జరిగిన తప్పుకు ఎలా శిక్షించుకోవాలో మీరే నిర్ణయించుకోండి



పశ్చిమబెంగాల్ ఘటనకు నిరసనగా మమతా బేగం రాజీనామా చేయాలని మొన్నటి రోజున ఏ పార్టీకి చెందని విద్యార్థి సంఘాల ఆందోళన, బాష్పవాయు గోళ ప్రయోగాలు, లాఠీ చార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగం, వాటర్ కెనాన్స్‌తో కంట్రోల్ చేయడం లాంటి ఘటనలు చేసినా ప్రజలు కంట్రోల్ కాకపోవడాన్ని పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి ఏమి చేయాలో దిక్కు తోచడం లేదు.

నిన్నటి రోజున భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర మొత్తం 12 గంటల బంద్‌కు పిలుపునిచ్చింది. ప్రతి గ్రామంలో, ప్రతి ప్రాంతంలో, ప్రతి తాలూకాలో, ప్రతి జిల్లాలో ఆందోళనలతో, ప్రజలు మమతా బేగం రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున రాష్ట్ర మొత్తం ఒక్కటై ఆందోళన చేసింది.

అతి భయంకరమైన, కిరాతకమైన, జుగుప్సాకంమైన, హేయమైన, నీతి బాహ్యమైన అతి కర్కసంగా, ఆ హాస్పిటల్లో జరుగుతున్న సంఘటనలను ఇక ఏ విద్యార్థి కూడా నోరెత్తి మాట్లాడకుండా భయం కలిగేటట్టుగా అంత భయంకరమైన రేప్ చేశారో, మర్డర్ చేశారో, ఇంకేదైనా చేయరానిది చేశారో, ఆ చేసిన వాళ్లకు, చేయించిన వాళ్లకు, నిజాయితీగా పని చేస్తున్న కొంత సిబిఐ వారికి, ఆ భగవంతునికి తప్ప ఇంకొకరికి తెలియదు.

మమతా బేగం మహిళ కదా సాటి మహిళలని కూడా చూడకుండా/లేకుండా పశ్చిమ బెంగాల్లో మహిళలకు జరిగిన సందేశ్ కాళీ ఘటనల మీద కానీ, ఈ ఆర్జేకర్ హాస్పిటల్‌లో మహిళా డాక్టర్ మీద జరిగిన ఘటనలను మహిళా మానవత్వమైన ఆమెను ప్రశ్నించలేదేమో! ఆమె మనసును ఏ విధంగా శాంతపరుచుకుందో, ఆమె ఆత్మకు ఏ విధంగా సమాధానం చెప్పుకొందో ఆమెకే తెలియాలి .

ఆమెకు తెలియదు తెలియక జరిగింది అనుకోవడానికి ఎక్కడా అవకాశమే లేదు. ఎందుకంటే సందేశ్ కాళీలో జరిగిన ఘటన ఒక రోజుది కాదు, ఒక గ్రామానికి కాదు, ఒక మహిళకు కాదు ఎంతో మంది మహిళలను చేశారో మీ పార్టీ వాళ్ళు మీవాళ్లు కాబట్టి మీకు తెలిసినంతగా ఇంకొకరికి తెలిసే అవకాశం లేదు. డైరెక్ట్ గా మీ పార్టీ కార్యకర్తలమని పార్టీ పనికని చెప్పి జరిగిన చేసిన దురాగతాలు మీకు తెలియదా. ఆ ఘోర తప్పిదాలను చేసిన వారిని మీరు రక్షించలేదా? కాపాడలేదా?

ఆ కాలంలో శిశు పాలుడు నూరు తప్పులు చేస్తే శ్రీకృష్ణుడు శిక్షించినట్టుగా, మీ ప్రభుత్వంలో చేసిన తప్పులన్నిటిని పశ్చిమబెంగాల్ ప్రజలు సహించలేక, భరించలేక ఇక ఈ రాష్ట్రానికి మీరు పనికిరారని నిర్ణయం చేసుకొని ఇంత పెద్ద ఎత్తున ఆందోళన రూపంలో ఈ కాలంలో శిక్షలు వేస్తున్నారు.

ఈ ఆందోళనలకు ఈ శిక్షలకు భయపడి మీరు కొత్త ఎత్తుగడ వేశారు. అదేమిటంటే అసెంబ్లీని సమావేశపరిచి అసెంబ్లీలో మీకు మెజారిటీ ఉంది కాబట్టి ఏ మహిళ మీద ఈ విధంగా అన్యాయం జరిగితే ఆ చేసిన వ్యక్తిని పది రోజుల్లో ఉరితీయాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించి, రాష్ట్రపతి గారి చేత ఆమోదముద్ర పొందాలని మీరు కలవిస్తున్నారు. లేనిచో పార్లమెంట్ ముందు, రాష్ట్రపతి కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయాలని ఆలోచిస్తున్నారు.

అదెలాగో జరగదని మీకు తెలుసు. గతంలో ఆంధ్రప్రదేశ్లో కూడా ఆడ పిల్లల మీద జరుగుతున్న అరాచకాలను, అకృత్యాలను ఆ ప్రభుత్వం కట్టడి చేయలేక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం.... నేను దిశ చట్టం తీసుకొస్తున్నాను.. ఆ చట్టం ప్రకారం 15 రోజుల లోపల నిందితుడు శిక్ష పడుతుంది అని అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించారు అది ఏమైందో దేశ ప్రజానీకానికి తెలుసు.

ఎందుకంటే అటువంటి చట్టాలు చేయాలంటే ఈ ప్రజాస్వామ్య దేశంలో ఎన్ని రకాలు ఇబ్బందులు వస్తాయో, ఎంతమంది జర్నలిస్టుల, అనలిస్టుల పేరుతో కేంద్రానికి వ్యతిరేకంగా ఒక నరేషన్ బిల్డ్ చేస్తారో అందరికీ తెలుసు. మీకూ తెలుసు..

ఇప్పటివరకు మౌనంగా ఉన్న ఇండి అసోసియేషన్ లో పార్టీలు ఈ విధంగా కేంద్రానికి వ్యతిరేకంగా మీకు సపోర్టుగా రావడానికి ఉపయోగపడుతుందని వారి మద్దతు కోసం దేశంలో మహిళల మీద జరుగుతున్న అన్యాయాలు మీద మీరొక్కరే ఉద్యమాలు చేసినట్టుగా నరేషన్ బిల్డ్ చేసుకోవడానికి ఇదొక కొత్త ఎత్తుగడ.

చివరకు మీ ఎత్తుగడలు చూసి భారత రాష్ట్రపతి గారు స్వయంగా ఇక చాలు చాలు అని మాట్లాడారంటే ఆ చాలు వెనక మీ పశ్చిమ బెంగాల్లో మీ ప్రభుత్వంలో చేసిన అరాచకాలను, ఆకృత్యాలను, ఇప్పటివరకు వాటిని కప్పిపుచ్చుకుంటూ మీరు 97% మీ మతంవారి ఓట్లతో గెలుస్తున్న మోసకారితనాన్ని అంత గమనించి/ గ్రహించి రాష్ట్రపతి గారు చాలు చాలు అని మీకు సందేశించారు.

ఈ డ్రామాలు, ఈ ప్రకటనలను పశ్చిమబెంగాల్ ప్రజలు ఇక చూడలేరు ఇంక చాలు అని మీరు నిర్ణయం చేసుకోండి చాలు.

- కరణం భాస్కర్
బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు,
7386128877.



## ప్రజాకోర్టులో తీర్పువచ్చింది.. ఇక విశాఖ కోర్టులోనే తీర్పు రావాలి

- విశాఖ కోర్టుకు నా సొంత ఖర్చులతోనే వచ్చాను
- వైసీపీ రాసలీలల్లో అధికారులు కూడా భాగస్వాములు అయ్యారు
- సాక్షి పత్రికపై పరువునష్టం కేసులో విశాఖ కోర్టుకు హాజరైన మంత్రి నారా లోకేష్
- తదుపరి విచారణ అక్టోబర్ 18కి వాయిదా

విశాఖపట్నం, మహానాడు:

ప్రజాకోర్టులో ఎన్డీయే కూటమికి బ్రహ్మాండమైన తీర్పు వచ్చిందని.. ఇక విశాఖ జిల్లా కోర్టులోనే తీర్పు రావాల్సి ఉందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సాక్షిపై పరువునష్టం కేసులో క్రాస్ ఎగ్జామినేషన్ కోసం గురువారం విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో మంత్రి హాజరయ్యారు. తదుపరి విచారణను కోర్టు అక్టోబర్ 18కి వాయిదా వేసింది. "చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి" పేరుతో సాక్షి పత్రిక 2019 అక్టోబర్ 22న ఓ కథనం ప్రచురించింది. ఆ కథనంలో అవాస్తవాలు ఉన్నాయని, తన ప్రతిష్ఠను ఉద్దేశపూర్వకంగా దిగజార్చారంటూ నారా లోకేష్ సాక్షి పత్రికపై రూ. 75 లక్షలకు పరువునష్టం దావా వేశారు.

### టీడీపీకి అధికారం కొత్త కాదు

కోర్టు విచారణ అనంతరం మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. గతంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన మొదటి ఆరు నెలల్లోనే నాపై సాక్షి విశాఖ ఎడిషన్‌లో అవాస్తవాలతో కూడిన కథనం ప్రచురించారు. విశాఖ ఎయిర్ పోర్ట్‌లో తాను టీ, కాఫీల కోసం రూ. 25 లక్షలు ఖర్చుచేశానని రాశారు. సాక్షి పత్రికలో పెట్టుబడులు మొత్తం వైఎస్ కుటుంబానివే. ఢిల్లీలో ఉన్న వీక్లీ మేగజైన్ కూడా అసత్యాలతో కూడిన కథనం ప్రచురించింది. దీనిపై ఆధారాలతో సహా ఇరువురికి లీగల్ నోటీసులు పంపించాను. బిల్లులు జనరేట్ అయిన 26 రోజుల్లో నేను ఒకే ఒక్క రోజు విశాఖలో ఉన్నానని స్పష్టంగా చెప్పడం జరిగింది. వీక్లీ మేగజైన్ తన తప్పుడు కథనంపై ఖండన వేశారు. క్షమించమని కోరారు. సాక్షి పత్రిక మాత్రం ఒప్పుకోలేదు. దీంతో రూ. 75 లక్షలకు ఆ పత్రికపై పరువునష్టం దావా వేశాను. టీడీపీకి అధికారం కొత్త కాదు. ప్రజాధనం దుర్వినియోగం చేయవద్దని మా నాయకుడు చంద్రబాబునాయుడు పదేపదే చెబుతారు.

### విశాఖ కోర్టుకు నా సొంత ఖర్చులతోనే వచ్చాను

గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కూడా నా సొంత వాహనాలనే వినియోగించాను. వాటర్, టీ ఖర్చుకు కూడా నేను డబ్బులు చెల్లించాను. ఇప్పుడు మంత్రి అయిన తర్వాత, ఈ రోజు కూడా నా సొంత వాహనంలోనే వచ్చాను. డీజిల్ ఖర్చు కూడా నా జేబు నుంచే చెల్లిస్తున్నాను. విమానానికి కూడా నా సొంత డబ్బులే ఖర్చు పెట్టాను. ఒక కప్పు కాఫీ తాగను, ఒక బాటిల్ నీళ్లు కూడా ప్రభుత్వం నుంచి ఏనాడూ తీసుకోలేదు.

నా తల్లిదండ్రులు నాకు నేర్పిన విలువలు అవి. బుధవారం రాత్రి కూడా విశాఖ పార్టీ కార్యాలయంలో నా సొంత బస్సులోనే నిద్రించాను. జగన్ రెడ్డి మాదిరిగా ఫైవ్ స్టార్ హోటళ్లు మేం వినియోగించం. సిగ్గులేకుండా ఇప్పుడు కూడా సాక్షి పత్రిక తరపున వచ్చిన న్యాయవాదులు వాదనలు వినిపించడం చాలా



బాధాకరం. చిన్నబాబు చిరుతిండి రూ. 25 లక్షలంటూ కథనంలో ఆరేడుసార్లు నా పేరు ప్రస్తావించారు. ఆ డబ్బును చంద్రబాబుగారి అకౌంట్ లో వేశానని కూడా రాశారు. ఒక కథనం ప్రచురించే ముందు పరిశోధన చేయాలి. నా స్టాండ్ తీసుకుని ఉంటే వాస్తవాలు చెప్పేవాడిని. సొంత బాబాయిని జగనే లేపేసి నారాసుర రక్త చరిత్ర అంటూ సాక్షిలో అసత్య కథనం ప్రచురించారు. దీనికి ఫుల్ స్టాప్ పడాలనే డిఫమేషన్ సూట్ వేశాను.

### జగన్ రెడ్డిలాగా నాకు ప్రజాధనం లూటీ చేయడం రాదు

జగన్ రెడ్డిలాగా నాకు ప్రజాధనం లూటీ చేయడం రాదు. దాదాపు రూ. 700 కోట్లు ఖర్చు పెట్టి రుషికొండలో విలాసవంతమైన ప్యాలెస్ పెట్టారు. సర్వే రాళ్లపై జగన్మోహన్ రెడ్డి బొమ్మ కోసం సుమారు రూ. 900 కోట్లు దుర్వినియోగం చేశారు. అడ్డగోలుగా ప్రజాధనాన్ని లూటీ చేశారు. ఖర్చు చేశారు. నాడు-నేడు ఎప్పుడూ ఆ విధంగా తెలుగుదేశం పార్టీ చేయదు. క్రమశిక్షణతో మేం మొదటి నుంచీ పనిచేస్తున్నాం. ప్రజల కోసం కష్టపడతాం.

### వైకాపా రాసలీలల్లో అధికారులు కూడా భాగస్వాములు

చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులను వదిలిపెట్టను అని నేను స్పష్టంగా చెప్పా. వైసీపీలో జరుగుతున్న రాసలీలల్లో అధికారులు కూడా ఇన్ వాల్వ్ అయ్యారని కథనాలు వచ్చాయి. వాటిపై ఎంక్వైరీ చేయాలి కదా. రెడ్ బుక్ చూసి ఎందుకు భయపడుతున్నారు. నన్ను అడ్డుకునేందుకు గతంలో జీవో నెం. 1 తీసుకువచ్చారు. మడిచి పెట్టుకోవాలని ఆనాడే చెప్పా. ఇవాళ రాష్ట్రంలో జగన్ రెడ్డి స్వేచ్ఛగా తిరుగుతున్నారు. విశాఖ రుషికొండ ప్యాలెస్ ను ఏవిధంగా వినియోగించుకోవాలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

### సంస్కరణలు ఏం తీసుకువచ్చినా పద్ధతి ప్రకారం చేస్తాం

గత ప్రభుత్వం నాడు-నేడు పేరుతో రూ. 9వేల కోట్లు ఖర్చు చేసింది. పది లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గారు. ఇదంతా జగన్ రెడ్డి అసమర్థత వల్లే. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేస్తాం. ఐదేళ్లలో ఏం చేస్తామో ప్రజలముందు పెడతాం. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మదింపు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాం. దీనిని ముందుకు తీసుకెళ్తాం. మన బడి-మన భవిష్యత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తాం. సీబీఎస్ఈ విధానంపై గత ప్రభుత్వం ఎలాంటి కసరత్తు చేయకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించాం. సమీక్షించి దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. సంస్కరణలు ఏం తీసుకువచ్చినా పద్ధతి ప్రకారం చేస్తాం.

### విశాఖను ఏఐ కేపిటల్‌గా తీర్చిదిద్దుతాం

చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి పారిశ్రామికవేత్తలు తరలివస్తున్నారు. పలువురు ఐటీ పారిశ్రామికవేత్తలు నన్ను కలిశారు. పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. 2019లో అదానీతో ఒప్పందం కుదుర్చుకుని సోలార్ ఎనర్జీ, డేటా సెంటర్ తీసుకువచ్చాను.

ఆ రోజు ఎగతాళి చేశారు. ఇవాళ మహారాష్ట్రకు, తెలంగాణకు తరలివెళ్లాయి. అందరితో మళ్ళీ చర్చించాం. విశాఖను ఏఐ కేపిటల్ గా తీర్చిదిద్దుతాం. విశాఖలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన భూఅక్రమాలపై విచారణ పూర్తిచేసి నివేదికను తదుపరి కేబినెట్ లో పెడతాం. అన్ని భూఅక్రమాలు బయటకు తీస్తాం. జగన్ రెడ్డి మొదటి నిర్ణయమే ఏక పక్షంగా ప్రజావేదికను కూల్చారు. సింగపూర్ ప్రభుత్వంతో చర్చించకుండా ఏకపక్షంగా ఒప్పందాన్ని రద్దు చేశారు. లులూ ప్రాజెక్టును తరిమికొట్టారు. అందరినీ ఒప్పించి పరిశ్రమలు తీసుకువస్తాం. పెట్టుబడులు తీసుకురావడంతోపాటు ప్రజలకు సంక్షేమం కూడా అందిస్తాం.

### విశాఖ స్టీల్‌ను కాపాడతాం

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపడతామని హామీ ఇచ్చాం. కేంద్రంతో ఇప్పటికే చర్చించాం. దీనిపై సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు. గత ప్రభుత్వం చేతగానితనం వల్ల పరిశ్రమకు కష్టాలు వచ్చాయి. గత ప్రభుత్వంలో మద్యం, ఇసుక, మైనింగ్ కుంభకోణాలు జరిగాయి. అవన్నీ బయటకు తీస్తాం. అక్రమ కట్టడాలు ఉంటే అధికారులు చర్యలు తీసుకుంటారు. ఐదేళ్లలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఇప్పటికే మెగా డీఎస్సీ ప్రకటించాం.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 30, ఆగస్టు 2024

## స్థలం ఉన్నవారికి సొంతింటి నిర్మాణానికి రూ.4లక్షల సాయం

● **ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట, మహానాడు:** రాష్ట్రంలో స్థలం ఉండి ఇంటినిర్మాణం కోసం చూస్తున్న వారి సొంతింటి కల నెరవేర్చడానికి రూ. 4లక్షల వరకు ప్రభుత్వం నుంచి సాయం అందుతుందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థలం ఉండి, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారు ఇందుకోసం అర్హులు అవుతారని, ఆ దిశగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన కూడా చేశారని గుర్తు చేశారు. ఆ మేరకు త్వరలోనే అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం, ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. స్థలాలు ఉన్నవారికి తప్పక సాయం అందుతుందని తెలిపారు.

చిలకలూరిపేట పురపాలక వైసీపీ చైర్మన్ షేక్ రఫాని, 8 మంది కౌన్సిలర్లు కూడా తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామం అన్న ఆయన ఇంకా నలుగురైదుగురు కౌన్సిలర్లు చేరడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మంచి వ్యక్తులు, తెలుగుదేశం పార్టీకి ఉపయోగపడతారని అనుకునే వారిని తప్పక ఆహ్వానిస్తామన్నారు. గురువారం స్థానిక శివప్రియనగర్‌ను ప్రత్తిపాటి సందర్శించారు. ప్లాట్ల యజమానుల సంఘం సభ్యులతో మాట్లాడారు. వెంచర్‌లో కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. అనంతరం ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. శివప్రియ నగర్ వెంచర్ వేసి దాదాపు 25 ఏళ్లు అవుతుందని, అప్పుడు డీటీసీపీ పంచాయతీ లేఅవుట్‌గా ఏర్పాటు చేశారన్నారు. సుమారు 40



ఎకరాలు 613 మంది పేద, మధ్య తరగతి వాళ్లు ఈ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసినట్టు తెలిపారు.

ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఎవరి ప్లాట్ ఎక్కడ ఉందో కూడా సరైనటువంటి హద్దులు గానీ ఈ ప్లాట్ నాదీ అని చెప్పుకునే పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో వారి సమస్యల్ని పరిష్కరిస్తామని 650 మంది ఎక్కడెక్కడా ఉన్నవారు నాటి రిజిస్ట్రేషన్ పత్రాలతో వస్తే ప్లాట్లు స్వాధీనం చేయడానికి శివప్రియనగర్ కమిటీ సిద్ధంగా ఉందని, దానికి ప్రభుత్వం కూడా పూర్తిగా సహకారం అందిస్తుందన్నారు.

అక్కడ సరైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, నీటి సరఫరా వంటి వసతులు లేవని.. ముఖ్యమంత్రితో మాట్లాడి అవన్నీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.

## వన మహోత్సవ ఏర్పాట్ల పరిశీలన

● **నేడు నరసరావుపేటకు రానున్న సీఎం, డిప్యూటీ సీఎం**

**నరసరావుపేట, మహానాడు:** పట్టణంలో నేడు జరుగు వన మహోత్సవం విజయవంతమయ్యేందుకు అవసరమైన ఏర్పాట్లను పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విచ్చేయనున్నారు. ఇక్కడి జేఎన్‌టీయూ కళాశాలలో వన మహోత్సవం నిర్వహించనున్నారు. కళాశాలలోని సభా స్థలాన్ని ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, పల్నాడు ఎస్పీ శ్రీనివాసరావు, కొమ్మాలపాటి శ్రీధర్, తదితర టీడీపీ ముఖ్య నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడారు.

గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జేఎన్‌టీయూకి శంకుస్థాపన చేశారు.. అదే జేఎన్‌టీయూ కళాశాలలో ఇప్పుడు వన మహోత్సవం జరగడం శుభ పరిణామం. గ్రామాలు, పట్టణాల నుంచి ఇటీవల విపరీతమైన కాలుష్యం వెలువడుతోంది. రాబోయే తారలు బాగుండాలి అంటే కాలుష్యం పూర్తిగా తగ్గించాలి. పచ్చదనంపై చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ దృష్టి పెట్టాలి. రాబోయే



యువతరం బాగుండాలనేదే తెలుగుదేశం పార్టీ, సీఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్ష. వన మహోత్సవం కార్యక్రమాన్ని మన నరసరావుపేటలో ప్రారంభించడం జిల్లాకి దక్కిన అరుదైన గౌరవం. కాగా, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అమరావతిలో సీఆర్డీఏ భవనం
# త్వరితగతిన నిర్మాణం

● **ఖజానాకు భారమైనా లబ్దిదారుల కోసం హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్ పూర్తికి సీఎం అంగీకారం**

● **ల్యాండ్ పూలింగ్‌కు తాజాగా భూములిస్తున్న వారికి సొంత గ్రామాల్లో ప్లాట్లు**

● **వచ్చే నెల 15వ తేదీ లోపు రైతులకు ఒక విడత కౌలు నిధులు జమ**

● **విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లపై కేంద్రానికి నివేదికలు**

● **జనవరి ఒకటి నుంచి పూర్తి స్థాయిలో అమరావతి నిర్మాణ పనులు**

● **37వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలోని నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి నారాయణ**

**అమరావతి, మహానాడు:** ల్యాండ్ పూలింగ్ ద్వారా రాజధానికి భూములిస్తున్న రైతులకు ప్రాధాన్యత ప్రకారం వారి గ్రామాల్లోనే తిరిగి ప్లాట్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన 37 వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి నారాయణ మీడియాకు వెల్లడించారు. 3 వేల 550 ఎకరాలు భూసమీకరణ ద్వారా రైతుల నుంచి సేకరించాల్సి ఉందన్నారు.

గతంలో భూములు ఇవ్వని వారు తాజాగా సీఆర్డీఏకు భూములు ఇచ్చేందుకు ముందుకొస్తున్నారని చెప్పారు. గత నెల రోజులుగా 120 ఎకరాలు భూమిని రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకు ఇచ్చినట్టు మంత్రి తెలిపారు. గతంలో ల్యాండ్ పూలింగ్ కు భూములిచ్చిన వారికి లాటరీ విధానంలో రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించేవారు. తాజాగా భూములిచ్చిన వారికి ప్రస్తుతం సీఆర్డీఏ వద్ద ఉన్న భూముల్లో ప్రాధాన్యత ప్రకారం రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు మంత్రి చెప్పారు...

రాజధానిలో నిర్మాణంలో ఉన్న సీఆర్డీఏ భవనంపై చర్చించారు..రాయపూడి సమీపంలో సీడ్ యాక్సిస్ రోడ్డును ఆనుకుని సీఆర్డీఏ కార్యాలయాన్ని ప్రభుత్వం నిర్మిస్తుంది...ఈ భవనం నిర్మాణానికి 160 కోట్లు కేటాయిస్తూ అథారిటీ నిర్నయం తీసుకున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 విధానంలో భవనం నిర్మిస్తున్నారు.. ఈ భవనం నిర్మాణం పూర్తయితే సీఆర్డీఏ,ఏడీసీతో పాటు మొత్తం మున్సిపల్ శాఖకు చెందిన అన్ని విభాగాలు ఇక్కడి నుంచే పనిచేస్తాయన్నారు. దీనివల్ల పాలన సులభం అవుతుందని చెప్పారు మంత్రి..ఈ భవనం నిర్మాణం వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని అన్నారు.

సీడ్ క్యాపిటల్‌లో మొత్తం 14.46 ఎకరాల్లో జీ ప్లస్ 18 అంతస్తులు ఉండేలా మొత్తం 12 టవర్లను నిర్మించాలని గత టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. దానికి తగ్గట్లుగా ఆన్ లైన్ లో బుకింగ్ ప్రారంభించగానే కేవలం గంటలోనే అన్ని ఫ్లాట్లు బుక్ అయిపోయాయని...714 కోట్లతో ఈ ప్రాజెక్ట్ చేపట్టగా గత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్ ను నిలిపివేసిందన్నారు. దీంతో ఫ్లాట్లు బుక్ చేసిన వారు నష్టపోకుండా ఈ ప్రాజెక్ట్ ను తిరిగి చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అయితే గత ఐదేళ్లుగా ప్రాజెక్ట్ చేపట్టకపోవడంతో 713 కోట్లతో పూర్తికావలసిన ప్రాజెక్ట్ విలువ 930 కోట్లకు పెరిగిపోయింది.. అయినా సరే ఫ్లాట్లు బుక్ చేసుకున్న వారు నష్టపోకూడదనే ఉద్దేశంతో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు.

### వచ్చే నెల 15వ తేదీలోగా కౌలు నిధులు విడుదల

రాజధానికి భూములిచ్చిన రైతులకు గత ప్రభుత్వం కౌలు చెల్లించలేదని మంత్రి నారాయణ ఆరోపించారు. గత ఏడాది కౌలు నిధులు 175 కోట్లు, ఈ ఆర్థిక సంవత్సరంలో 225 కోట్లు బకాయి ఉందన్నారు. అయితే గత ఏడాది ఇవ్వాల్సిన 175 కోట్ల నిధులను వచ్చే నెల 15లోగా రైతుల ఖాతాల జమ చేసేలా సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారన్నారు.

ప్రస్తుతం ఖజానా మొత్తం ఖాళీ అయిపోయిందని.. ఈ ఏడాది ఇవ్వాల్సిన కౌలు నిధులు కొంత గ్యాప్ తర్వాత చెల్లిస్తామన్నారు.పెన్షన్లకు నిధులు భారీగా వెచ్చిస్తుండటంతో ప్రభుత్వానికి కొద్దిగా ఆదాయం వచ్చిన తర్వాత పెండింగ్ కౌలు నిధులు చెల్లిస్తామని రైతు సోదరులకు స్పష్టం చేశారు మంత్రి.

### విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైలుకు మళ్ళీ కదలిక

సీఎం చంద్రబాబు వద్ద జరిగిన సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో విజయవాడ, విశాఖ మెట్రో రైలు ప్రాజెక్ట్ లపై చర్చ జరిగింది. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం విజయవాడ, విశాఖలో మెట్రో ప్రాజెక్ట్‌లు చట్టంలో పేర్కొన్నారన్నారు. దానికి తగ్గట్లుగానే మెట్రో ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రక్రియ వెంటనే మొదలు పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడలో రెండు దశల్లో మెట్రో ప్రాజెక్ట్ చేపట్టేలా డీపీఆర్ సిద్ధం చేశారు. మొదటి దశలో విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ వరకూ 25.95 కిమీ, అలాగే బస్టాండ్ నుంచి పెనమలూరు వరకూ 12.45 కిమీ నిర్మాణం చేపట్టనున్నారు.

మొత్తం మొదటి దశలో 38.40 కిమీ మేర నిర్మాణానికి తాజా అంచనాల ప్రకారం 11 వేల 9 కోట్లు ఖర్చవుతుంది. ఇక రెండో విడతలో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ నుంచి అమరావతి రాజధానికి మొత్తం 27.80 కిమీ మేర మెట్రో నిర్మాణం చేసేలా డీపీఆర్ రూపకల్పన చేసారు...దీనికి 14 వేల 121 కోట్లు ఖర్చవుతుందని అంచనా.. అంటే విజయవాడ మెట్రోకు మొత్తం రెండు దశలకు కలిపి 66.20 కిమీ మేర నిర్మించే ప్రాజెక్ట్ కు 25 వేల 130 కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ చెప్పారు.

ఇక విశాఖ పట్నంలో రెండు దశల్లో నాలుగు కారిడార్లలో రెండు దశల్లో మెట్రో నిర్మాణానికి ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం అయింది..మొదటి దశలో స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాడి వరకూ 34.40 కిమీల మేర మొదటి కారిడార్, గురుద్వారా నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకూ మొత్తం 5.07 కిమీ మేర రెండో కారిడార్, తాడిచెట్ల పాలెం నుంచి చిన వాల్తేరు వరకూ 6.75 కిమీ మేర మూడో కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. అంటే మొదటి దశలో మొత్తం 46.23 కిమీ మేర మూడు కారిడార్లలో మెట్రో చేపట్టనున్నారు. ఇక రెండో దశలో కొమ్మాడి నుంచి భోగాపురం ఎయిర్ పోర్ట్ వరకూ 30.67 కిమీ మేర మెట్రో నిర్మాణం చేపట్టనున్నారు. అంటే విశాఖలో మొత్తం 76.90 కిమీ మేర మెట్రో ప్రాజెక్ట్ నిర్మాణానికి మొదటి దశలో 11 వేల 4987 కోట్లు, రెండో దశలో 5,734 కోట్లు కలిపి మొత్తం 17,232 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు మంత్రి నారాయణ చెప్పారు.


ఈ రెండు ప్రాజెక్ట్‌ల ఫేజ్ వన్‌కు సంబంధించిన అంచనాలను వీలైనంత త్వరగా కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. అయితే మెట్రో నిర్మాణానికి సంబంధించి కేంద్రం వద్ద నాలుగు రకాల ప్రతిపాదనలు ఉన్నాయన్నారు. విభజన చట్టం ప్రకారం మెట్రో నిర్మాణం మొత్తం కేంద్రమే భరించాలని పేర్కొన్నట్లు మంత్రి చెప్పారు. విజయవాడకు ఇప్పటికిప్పుడు మెట్రో రైలు అవసరం లేకపోయినా రాబోయే పదేళ్లలో పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకుని కీలకమైన మెట్రో ప్రాజెక్ట్‌లు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామన్నారు. ట్రాఫిక్ కంట్రోల్ కోసం ప్రపంచం మొత్తం మెట్రో రైలుపై ఆధారపడిందని...పెరిగే జనాభా ప్రకారం విజయవాడకు మెట్రో అవసరం ఉంటుందని అన్నారు.

### జనవరి నుంచి అమరావతి నిర్మాణ పనులు

అమరావతి నిర్మాణానికి సంబంధించి ప్రస్తుతం అధ్యయనం జరుగుతుందన్నారు మంత్రి పొంగూరు నారాయణ. త్వరలో అన్ని పనులకు టెండర్లు పిలిచి జనవరి ఒకటో తేదీ నుంచి పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు ప్రారంభించేలా ముందుకెళ్లున్నట్లు స్పష్టం చేసారు.

## ముంబాయి సినీనటిపై వైసీపీ నేతలు, పోలీసులు ప్రవర్తించిన తీరు అమానుషం


● **డొక్కా మాణిక్యవరప్రసాద్**



**గుంటూరు, మహానాడు:** ముంబాయి సినీనటిపై వైసీపీ నేతలు, పోలీసులు ప్రవర్తించిన తీరు అమానుషమని డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. ముంబాయి నుంచి కిడ్నాప్ చేసి, ఆస్తులను రాయించుకొని సజ్జల ఆధ్వర్యంలో తీవ్ర మానసిక క్షోభకు గురిచేసిన వైసీపీ నేతలు, ఐపీఎస్ అధికారులు తక్షణం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. దీనిపై సజ్జల క్రిమినాలజీతో పాటు ఐపీఎస్ అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సజ్జలను ఇంట్లో ఆయన భార్య 6 నెలల పాటు బహిష్కరించి సిగ్గు వచ్చేలా చేయాలని విజ్ఞప్తి చేశారు... చట్టవ్యతిరేకమైన కార్యకపాలకు పాల్పడిన ఐపీఎస్ అధికారులు కూడా ఇంట్లో ఇలాంటి శిక్షలు భార్యలు అమలు చేయాలని సూచించారు.... వైసీపీ పార్టీ నుంచి మోపిదేవి, పోతుల, బీదా, పార్టీని వీడుతున్నందుకు సాదరంగా ఆహ్వానించారు... రాజకీయంగా రాష్ట్రాన్ని వైసీపీ నుంచి బతికించాలని వైసీపీ నేతలకు పిలుపు నిచ్చారు.... సభ్యసమాజం సిగ్గుపడాల్సిన పరిస్థితి... ఐపీఎస్ అధికారులు వైసీపీ కండువాలు కప్పుకొని 5సం.లు అరాచకాలు సృష్టించారని, తక్షణమే రాజీనామా చేసి వైసీపీ ప్రత్యక్షంగా పాల్గొనాలని విమర్శలు గుప్పించారు.

## వైసీపీ ప్రభుత్వం హయాంలో నష్టపోయాం..

● **భ్రమరా టౌన్ షిప్ అధినేత గళ్ళా రామచంద్రరావు**



**గుంటూరు, మహానాడు:** వైసీపీ ప్రభుత్వం హయాంలో మేం చాలా నష్టపోయామని భ్రమరా టౌన్ షిప్ అధినేత గళ్ళా రామచంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మీడియాతో మాట్లాడారు. భ్రమరా టౌన్ షిప్ లో అనేక చోట్ల వెంచర్లు వేసాం. అనేక మంది వద్ద పొలాలు కొనుగోలు చేసి వ్యాపారం చేస్తున్నాం. ఎమ్మెల్యే భర్త అని కొన్ని మీడియా సంస్థలు నా పై బురద చల్లుతున్నారు. పిడుగురాళ్ల లో వేసిన వెంచర్ లో భూమి చల్లా రమేష్ వద్ద కొనుగోలు చేసాం. వెంకట్రావు తో మాకు ఎటువంటి సమస్య లేదు. పొలాన్ని రిజిస్ట్రేషన్ చేయాల్సింది రమేష్. నా భార్య ఎమ్మెల్యే కాక ముందు నుండి వ్యాపారం చేస్తున్నాం. గతం లో వెంచర్‌లో వేసిన రోడ్డులు కూడా ప్రొక్లైన్ల తో రోడ్లు ధ్వంసం చేశారు. పోలీసుస్టేషన్ లో రోడ్లు ధ్వంసం చేసిన వారిపై కేసు పెట్టినా నమోదు చేయలేదు. ప్రజలకు సేవ చేసేందుకే మేం రాజకీయాల్లోకి వచ్చాం. పేద కుటుంబం నుండి వచ్చి అంచెలంచెలుగా ఎదిగి తెలుగుదేశం పార్టీలో సీటు తెచ్చుకొని ఎమ్మెల్యేగా గెలిచాం.

## వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం

● **ఎమ్మెల్యే గళ్ళా మాధవి**




**గుంటూరు, మహానాడు:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గురువారం పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. తొలుత గుంటూరు పట్టాభిపురం మెయిన్ రోడ్డులో నూతన జిమ్ ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ.. మారుతున్న జీవన శైలికి అనుగుణంగా సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరు వ్యాయమం చేయాలన్నారు. 42వ డివిజన్ ఎస్‌వీఎన్ కాలనీ నారాయణ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వారిలో స్ఫూర్తిని నింపే విధంగా ప్రసంగించారు.

అనంతరం ఇన్నర్‌రింగ్ రోడ్డులో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జరిగే హాకీ టోర్నమెంట్ కార్యక్రమానికి హాజ రయ్యి పోటీలను ప్రారంభించారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు

**గుంటూరు, మహానాడు:** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అంతర్జాతీయ స్పోర్ట్స్ డే, తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మారుతీ నగర్ లోని రామిశెట్టి రామారావు మున్సిపల్ స్కూల్ లో వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థినివిద్యార్థులకు గురువారం బహుమతులు అందించింది. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాస రావు మాట్లాడుతూ చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో అభ్యసించాలని, అలాగే క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. చైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ ప్రతిభ చూపిన విద్యార్థులకు తగిన చేయూతను సంస్థ తరుపున అందిస్తామన్నారు.



ట్రెజరర్ సాయిరాం స్కూల్ ప్రిన్సిపల్ రామకృష్ణ, లక్ష్మీ, మానవత సంస్థ గురవా రెడ్డి, విజయలక్ష్మి మేనేజర్ సాయి కిరణ్, స్కూల్ అధ్యాపకులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 30, ఆగస్టు 2024

# కుబేర స్టైలిష్ పోస్టర్

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్-అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ కుబేర. లీడ్ రోల్స్ తో సహా రష్మిక మందన్న పాత్రని పరిచయం చేసిన పోస్టర్లు, గ్లింప్సుకు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. నాగార్జున పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.

పోస్టర్‌లో నాగార్జున న్యూ లుక్‌లో, స్టైలిష్ గా ఎదురుగా ఉన్నవారికి ఆప్యాయంగా పలకరిస్తూ కనిపించారు. అతని చిరునవ్వు ఎప్పిరియన్స్ కి ఎలిగెన్స్ ని యాడ్ చేసింది.

హై బడ్జెట్‌తో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో జిమ్ సర్భ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్న కుబేర, తమిళం, తెలుగు, హిందీ భాషల్లో మల్టిలింగ్వెల్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోంది.





# వర్మ చేతుల మీదుగా ఉద్వేగం టీజర్ లాంచ్

కళా సృష్టి ఇంటర్నేషనల్, మని దీప్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై మహిపాల్ రెడ్డి తెరకెక్కిస్తున్న చిత్రం ఉద్వేగం ఫస్ట్ కేసు. ఈ చిత్రానికి శంకర్ లుకలపుమధు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. త్రిగున్ ప్రాధాన పాత్రలో, శ్రీకాంత్ అయ్యంగార్ విభిన్న పాత్రలో నటిస్తున్న ఉద్వేగం చిత్రానికి సంబంధించిన టీజర్ తాజాగా విడువలైంది. ప్రముఖ సెన్సేషనల్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ చేతుల మీదుగా ఈ చిత్రం టీజర్ రిలీజ్ అయింది. ఈ చిత్రంలో త్రిగున్, శ్రీకాంత్ భరత్, సురేష్ నాయుడు, పరుచూరి గోపాలకృష్ణ, శివ కృష్ణ, ఐడ్రీమ్ అంజలి తదితరులు నటిస్తున్నారు. ఈ సందర్భంగా రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ.. కోర్టు రూమ్ డ్రామాతో తెలుగులో చాలా తక్కువ సినిమాలు వచ్చాయి. ట్రైలర్ చూసిన తరువాత చాలా సిన్సియర్ అటెమ్ట్ అనపించిందని ఆర్జీవి అన్నారు. అంతే కాకుండా చాలా సహజంగా యాక్టింగ్ చేసినట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థం అవుతుంది. ఈ చిత్రం కచ్చితంగా తెలుగు పరిశ్రమలో వండర్ క్రియేట్ చేయబోతుందని పేర్కొన్నారు. ముందుగానే సినిమా దర్శక నిర్మాతలకు శుభాకాంక్షలు తెలిపారు. సినిమా విడుదల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. అలాగే యాక్టర్ అదిత్య 25వ చిత్రం, అలాగే త్రిగున్ సైతం 25వ చిత్రం ఉద్వేగం అని, శ్రీకాంత్ అయ్యంగార్ లాంటి యాక్టర్స్ ఈ చిత్రంలో పని చేయడం గ్రేట్ అని ఆర్టీవీ పేర్కొన్నారు. కోర్టు రూమ్ డ్రామాలు విజువల్‌గా చూడడానికి చాలా అద్భుతంగా ఉంటాయని, ఈ చిత్రం ట్రైలర్ చూసినప్పుడు అదే ఉద్వేగాన్ని కలిగించిందని ఆర్జీవీ తెలిపారు.



## 1980 నేపథ్యంలో సంస్కృతి, హైందవ విలువలని

# ప్రతిబింబించేలా ఎన్టీఆర్ సినిమా

తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీ జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్‌లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రంలో తెలుగమ్మాయి వీణరావ్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి రచన, దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ ని "న్యూ టాలెంట్ రోర్స్ ఏ" బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. కింగ్ అక్కినేని నాగార్జున సెలబ్రేట్ చేసుకుంటూ, తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌కి సంబధించిన ముఖ్యమైన అప్డేట్ ఇచ్చారు. ఈ సినిమా 1980 నేపథ్యంలో వుంటుందని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ.. సభకు నమస్కారం. ఈ సినిమాకి సంబధించిన మొదటి ఈవెంట్ మా ఆరాధ్య దైవం నందమూరి తారకరామారావు అబ్బాయి నందమూరి బాలకృష్ణ గారి పుట్టిన రోజున జరుపుకున్నాం. అక్కినేని నాగార్జున నాలో ప్రతిభని గుర్తించి దర్శకుడిగా జన్మనిచ్చారు. ఆయన నాకు గాడ్ ఫాదర్. ఆయన బర్త్ డేని పురస్కరించుకొని ఈ మూడో వేడుక జరుపుకోవడం ఆనందంగా వుంది. నాగార్జున గారికి మనస్ఫూర్తిగా జన్మదిన శుభాకాంక్షలు. నాగార్జున గారు, హరికృష్ణ గారిని కలిపి సీతారామరాజు సినిమా తీయడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. యాదృచ్ఛికంగా హరికృష్ణ గారి వర్ధంతి నేడు కావడం బాధకరం. నాకు తెలుగు భాష అంటే చాలా ఇష్టం. సృష్టిలో ప్రతి శబ్దాన్ని అక్షర రూపంలో రాగలిగే భాష తెలుగు. తెలుగు భాషా దినోత్సవం రోజున ఈ వేడుక జరుపుకోవడం ఆనందంగా వుంది. ఈ వేడుక ఒక్క ముఖ్య ఉద్దేశం.. ఈ సినిమా కథా నేపథ్యం ప్రకటించడం. 1980 నేపథ్యంలో ఈ కథ జరగబోతోంది అన్నారు.




# "ఓహ్!" టీజర్‌ను విడుదల చేసిన రచయిత భాష్యా శ్రీ

జీవిత బడుగు సమర్పణలో ఏకారి ఫిలిమ్స్ పతాకంపై రఘు రామ్ హీరోగా, శృతి శెట్టి, నైనా పాఠక్ హీరోయిన్స్ గా ఇదివరకే పలు చిత్రాలకి దర్శకత్వం వహించిన సత్యనారాయణ ఏకారి స్వీయ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న చిత్రం "ఓహ్!". కులుమునాలి, ఆగ్రా, గోవా, హైదరాబాద్ వరంగల్ వంటి అందమైన ప్రదేశాలలో షూటింగ్ పూర్తి చేసుకుంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమైన సందర్బంగా చిత్ర టీజర్ ఆవిష్కరణ వేడుక హైదరాబాద్‌లో ఇటీవల ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన ప్రముఖ సినీ గేయ రచయిత భాష్య శ్రీ చిత్ర టీజర్‌ను లాంచ్ చేశారు. అనంతరం చిత్ర సమర్పకురాలు బి ఆర్ ఆర్ గ్రూప్స్ అధినేత్రి శ్రీమతి జీవిత బడుగు మాట్లాడుతూ : మేము మా బిజినెస్ లో కస్టమర్స్ కు అద్భుతమైన క్వాలిటీ అందిస్తున్నాము అలాగే ఇప్పుడు ఓహ్ మూవీని కూడా అంతే క్వాలిటీ తో ప్రేక్షకులకు అందిస్తున్నాము అని అన్నారు.



## అల్లు అర్జున్‌కి నందమూరి బాలకృష్ణ

# స్వర్ణోత్సవ వేడుకలకు ఆహ్వానం

నందమూరి బాలకృష్ణ గారు సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ గా సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేశారు. నేషనల్ అవార్డు గ్రహీత ఐకాన్ స్టార్ట్ అల్లు అర్జున్ గారిని కలిసి తెలుగు సినీ ఇండస్ట్రీ తరపున ఆహ్వానించిన ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ గారు, ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ గారు, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్న కుమార్ గారు, తెలంగాణ స్టేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రెటరీ అనుపమ రెడ్డి గారు, మా అసోసియేషన్ నుండి మాదాల రవి గారు, శివ బాలాజీ గారు, నిర్మాత ముత్యాల రామదాసు గారు.

# వి.సముద్ర దర్శకత్వంలో 'కుంభ' చిత్రం ప్రారంభం

ప్రముఖ దర్శకుడు వి సముద్ర స్వీయనిర్మాణంలో దర్శకత్వం వహిస్తున్న మూవీ 'కుంభ'. వి సముద్ర ఫిలిం బ్యానర్‌పై తెరకెక్కే ఈ చిత్ర ప్రారంభోత్సవం హైదరాబాద్ ఫిలింనగర్, దైవ సన్నిధానంలో ఘనంగా జరిగింది. హీరో విజయ్ రామ్‌పై ముహూర్తపు షాట్‌కు డీఎస్ రావు క్లాప్ కొట్టగా, సముద్ర సతీమణి విజయలక్ష్మి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి సన్నివేశానికి చంద్రమహేష్, దేవి ప్రసాద్ గౌరవ దర్శత్వం వహించారు. ఈ సందర్భంగా ఈ చిత్ర దర్శకనిర్మాత వి సముద్ర మాట్లాడుతూ... "బలమైన కథలను నమ్ముకుని కొత్త వాళ్లతో 5 సినిమాలు చేస్తున్నాను.

అందులో 'కుంభ' చిత్రం ఒకటి. నా సినిమాలకు పని చేసే టీమ్‌తోనే 'కుంభ' ప్రాజెక్టు చేస్తున్నాను. ఆరు భారతీయ భాషల్లో ఈ పాన్ ఇండియా సినిమా చేస్తున్నాను. 'కుంభ' సినిమాతో పాటు 'వరద రాజు గోవిందం', 'రామ జన్మభూమి', 'ఇండియా సీఈఓ', 'ప్రొడక్షన్ నెం 5' వంటి సినిమాలు కూడా ఆరు భారతీయ భాషల్లో పాన్ ఇండియా సినిమాలుగా చేయబోతున్నాను. వి సముద్ర ఫిలిం బ్యానర్‌పై తెరకెక్కే ఈ ప్రాజెక్టులను ప్రకటించడం ఆనందంగా ఉంది. మా కొత్త సినిమాలకు మీ ఆశీర్వాదాలు ఉండాలి." అని అన్నారు.



# థింక్ ప్రొడక్షన్ కంపెనీ అనౌన్స్‌చేసిన ప్రముఖ దర్శక నిర్మాత పూర్వాజ్

"శుక్ర", "మాటరాని మౌనమిది" వంటి వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు దర్శక నిర్మాత పూర్వాజ్. ఆయన ప్రస్తుతం "ఏ మాస్టర్ పీస్" అనే భారీ సూపర్ హీరో చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ, జ్యోతి పూర్వాజ్, మనీష్ గిలాడ , అషు రెడ్డి, స్నేహ గుప్త కీ రోల్స్ లో నటిస్తున్నారు.

శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్ సినిమాల నిర్మాణంలో భాగమైన పూర్వాజ్... తాజాగా 'థింక్ సినిమా' ప్రొడక్షన్ హౌస్ ను ప్రకటించారు. థింక్ సినిమా బ్యానర్ ద్వారా కంటెంట్ ఉన్న మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించబోతున్నట్లు ప్రొడ్యూసర్, డైరెక్టర్ పూర్వాజ్ తెలిపారు. ఈ సంస్థ మొదటి సినిమా ఈ ఏడాదిలోనే ప్రారంభమై వచ్చే ఏడాది జూలైలో విడుదలకు తీసుకొస్తామని పూర్వాజ్ వెల్లడించారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత పూర్వాజ్ మాట్లాడుతూ – మేము గతంలో పలు పైలట్ ఫిలింస్, వెబ్ మూవీస్ చేశాం. శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్ చిత్రాల నిర్మాణంలో భాగమయ్యాం. ఆ ప్రాజెక్ట్స్ లతో ప్రొడక్షన్ లో వచ్చిన అనుభవంతో సొంత నిర్మాణ సంస్థ థింక్ సినిమాను ప్రకటిస్తున్నాం అన్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 30, ఆగస్టు 2024

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 1,72,131

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో

